TGTEL/25/A3750

... నిజమే ...

# నిజాయితీ

https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

"నిజాయితీ" ఒక ముఖ్యమైన నైతిక లక్షణం ఇది విశ్వసనీయత, విధేయత మరియు సమగ్రతను పెంచుతుంది.

ఎడిటర్ : బొడ్డుపల్లి మల్లయ్య సంపుటి 1 సంచిక 49 నెట్‌వర్క్ ఇంచార్జ్ & మెయింటెనెన్స్ : గుండూర్ శ్యామ్ . మంగళవారం 06 జనవరి 2026 వెల 4:00

## తెలంగాణ మహిళలకు గుడ్‌న్యూస్ - మంత్రి సీతక్క



హైదరాబాద్, జనవరి 05 (నిజాయితీ) : !తెలంగాణలో మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. అందుకే రాష్ట్రంలో కిశోర బాలికలు, వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక మహిళా స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేయనున్నట్లు సీతక్క ప్రకటించారు. అంతేకాకుండా మహిళా సంఘాలు ముందుకు.. వస్తే క్యాంటీన్లు, పాల బూత్‌లు వంటివి ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం మద్దతు ఇస్తుందని తెలిపారు. అసెంబ్లీలో సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు మంత్రి ఈ మేరకు సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో కిశోర బాలికలు, వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక మహిళా స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. తెలంగాణలో మహిళా సాధికారతకు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా.. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నాల్గవ రోజు ప్రారంభం కాగా.. సభ మొదలైన వెంటనే స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రశ్నోత్తరాలను చేపట్టారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటుపై సభ్యులు ప్రశ్న అడగగా.. మంత్రి సీతక్క ఈ మేరకు సమాధానం చెప్పారు.

**మహిళా సంఘాల్లో 15 ఏళ్లు దాటిన అమ్మాయిలు..**


తెలంగాణలో ప్రతి మహిళ స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉండాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పం మంత్రి సీతక్క చెప్పారు. అందుకోసమే రాష్ట్రంలో 15 సంవత్సరాలు దాటిన బాలికల, వృద్ధుల వరకూ మహిళా సంఘాల్లో సభ్యులుగా చేర్చుతున్నామని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా బతుకమ్మ పండుగకు పంపిణీ చేయాల్సిన ఉచిత చీరలు ఎందుకు ఆలస్యమయ్యాయో తెలిపారు మంత్రి సీతక్క. రాష్ట్రంలోని మహిళలందరికీ ఇందిరమ్మ చీరలు ఇవ్వాలని భావించామని చెప్పిన మంత్రి.. ఉత్పత్తి ఆలస్యం కారణంగా పట్టణ ప్రాంతాల్లో పంపిణీ ఆగిపోయిందన్నారు. క్యాంటీన్లు పెట్టుకోవడానికి సహాయం..మహిళా సంఘాలు ముందుకు వస్తే.. ఆసుపత్రులు కాలేజీలు, ఆలయాలు వంటి రద్దీ ప్రాంతాల్లో.. క్యాంటీన్, పాల బూత్, కిరాణ షాపులు వంటి ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం తరఫున మద్దతు ఇస్తామని మంత్రి సీతక్క చెప్పారు. కాగా, యాదగిరిగుట్ట వద్ద స్వయం సహాయక సంఘాల చేత క్యాంటీన్‌తో పాటు.. ఇతర దుకాణాలను ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ నుంచి ప్రతిపాదనలు తీసుకుంటామని చెప్పారు. మహిళల సాధికారత కోసం ప్రభుత్వం ఈ మేరకు వినూత్న కార్యక్రమాలు చేపడుతోందని.. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని మహిళలు.. మహిళా సంఘాల్లో చేరాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు.కాగా, సోమవారం (జనవరి 5) అసెంబ్లీలో పలు కీలక గెజిట్ నోటిఫికేషన్లను ప్రభుత్వం సభ ముందు పెట్టనుంది. తెలంగాణ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ పెండింగ్ వార్షిక నివేదికలను శాసనసభ్యులకు ప్రభుత్వం అందించనుంది. అంతేకాకుండా తెలంగాణ విశ్వవిద్యాలయాల సవరణ బిల్లు, జీఎస్టీ సవరణ బిల్లులపై చర్చించి శాసనసభ ఆమోదించనుంది. ఆ తర్వాత హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్ (హెచ్‌ఐఎల్‌ఐ) విధానంపై సభలో చర్చ జరుగనుంది.

## ఈ కేసులో స్టే ఇవ్వాలని సుప్రీంకోర్టును వచ్చేవారం కోరతాం: ఉత్తమ్



హైదరాబాద్, జనవరి 05 (నిజాయితీ) :పోలవరం- నల్లమల సాగర్ అంతరాష్ట్ర నిబంధనలకు వ్యతిరేకమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. పోలవరం- నల్లమల సాగర్ ను ఫోరమ్ లలో అన్ని వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. నల్లమల సాగర్ ను వ్యతిరేకిస్తూ జిఆర్‌ఎంబికి లేఖ రాశామని, తమ అభిప్రాయాన్ని గోదావరి బోర్డు కూడా సమర్థించిందని తెలియజేశారు. పోలవరం- నల్లమలసాగర్ ను మహారాష్ట్ర, కర్ణాటక కూడా వ్యతిరేకించాయని, రిట్ పిటిషన్ కాదని.. సూట్ పిటిషన్ తో రావాలని సుప్రీం కోర్టు సూచిందని ఉత్తమ్ పేర్కొన్నారు. ఈ కేసులో స్టే ఇవ్వాలని సుప్రీంకోర్టును వచ్చేవారం కోరతామని,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే రాయలసీమ ఎత్తిపోతలు ఆగిందని అన్నారు. గతంలో ఆగి ఉంటే బిఆర్‌ఎస్ ఎందుకు చెప్పలేదు? అని ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు.

## కంటతడి పెట్టిన కవిత .. సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్, జనవరి 05 (నిజాయితీ) : బిఆర్‌ఎస్ చేరికకు ముందే జాగృతిని స్థాపించానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత తెలపారు. తెలంగాణ కోసం గల్లీలో కాదు, ఢిల్లీలోనూ కొట్లాడానని అన్నారు. ఈ సందర్భంగా సోమవారం శాసనమండలిలో ఆమె ప్రసంగించారు. 8 ఏళ్లు స్వతంత్ర సంస్థగా పనిచేశామని, ఆస్కార్ ఫెర్నాండేజ్ తో మాజీ సిఎం కెసిఆర్ కు మీటింగ్ ఏర్పాటు చేసింది తానేనని, తెలంగాణ జాగృతిని స్థాపించి ఉద్యమంలోకి వచ్చానని తెలియజేశారు. నిజామామాబాద్ ఎంపిగా నేను పోటీ చేస్తే అందరు బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు గెలుస్తారని తనకు టికెట్ ఇచ్చారని, 8 ఏళ్లుగా ప్రజల కోసం నేను చేస్తున్న ప్రయత్నాన్ని అడ్డుకున్నారని కంటతడి పెట్టారు. పార్టీలో మౌత్ పీస్ గా ఉన్న ఛానెళ్లు, పేపర్లు తనకు ఏనాడు మద్దతు ఇవ్వలేదని, తాను ప్రశ్నిస్తే తనపై కక్ష కట్టారని మండలిలో పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం లేకుంటే ఎలా? అని ప్రశ్నించారు. కక్షగట్టి తనను పార్టీ నుంచి బహిష్కరించారని కవిత భావోద్వేగం చెందారు. అంబేద్కర్ విగ్రహం నుంచి మొదలు పెడితే అమరజ్యోతి వరకు ప్రతి దాంట్లో అవినీతి జరిగిందని, బోధన్ షుగర్ ఫ్యాక్టరీ తెరవకపోడవం అవమానకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. టిఆర్‌ఎస్ నుంచి బిఆర్‌ఎస్ గా పేరు మార్పును తాను అంగీకరించలేదని, తనతండ్రి చుట్టున్న వ్యక్తులు దురాగతాలు చేస్తుంటే పట్టించుకోవడం కూడా పొరపాటే నని కవిత పేర్కొన్నారు.

## ఆమె పార్టీ పెడితే మాకేం నష్టం లేదు: రామచందర్ రావు



హైదరాబాద్, జనవరి 05 (నిజాయితీ) :

తెలంగాణ శాసన మండలిలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. అంతేకాక.. జాగృతి త్వరలోనే రాజకీయ పార్టీగా మారుతుందని అన్నారు. ఈ వ్యాఖ్యలపై తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచందర్ రావు స్పందించారు. ఎవరైనా పార్టీ పెట్టుకోవచ్చు అని అన్నారు. కెఏ పాల్ కూడా పార్టీ పెట్టారని గుర్తు చేశారు. ఆమె ఆత్మ గౌరవం ఎలా దెబ్బతింతో అది వారి కుటుంబ అంశమని, ఆమె పార్టీ పెట్టడం వల్ల తమకు వచ్చే నష్టమేమీ లేదని అన్నారు. ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని చెప్పారు. విబి జి రామ్‌ను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయడాన్ని రామందర్‌రావు వ్యతిరేకించారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఎవరికీ మంచి జరగలేదని అన్నారు. వివిధ రాష్ట్రాల్లో ఉపాధి హామీ పథకంలో రూ.వేల కోట్ల అవినీతి జరిగిందని చెప్పారు. పారదర్శకత లేని స్కీములే కాంగ్రెస్ ఉండాలని కోరుకుంటుందని పేర్కొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావుకు బిగ్ రిలీఫ్



హైదరాబాద్, జనవరి 05 (నిజాయితీ) :

ఫోన్ ట్యాపింగ్ కేసులో బిఆర్‌ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావుకు సుప్రీం కోర్టులో భారీ ఊరట లభించింది. రాష్ట్ర ప్రభుత్వం హరీష్ రావును ప్రతివాదిగా చేరుస్తూ దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సుప్రీం ధర్మాసనం కొట్టేసింది. హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావును విచారించేందుకు అనుమతి ఇవ్వాలంటూ సుప్రీం కోర్టులో రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌ను సోమవారం జస్టిస్ బివి నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. ఇరు పక్షాల వాదనలను విన్న సర్వోన్నత న్యాయస్థానం, హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల్లో తాము ఎలాంటి జోక్యం చేసుకోలేమని తేల్చి చెప్పింది. ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా వాదనలు వినిపించారు. కేసు విచారణ కీలక దశలో ఉన్నందున, మాజీ మంత్రి హరీశ్ రావును విచారించేందుకు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వం సుప్రీంకోర్టును అభ్యర్థించగా, అందుకు ధర్మాసనం నిరాకరించింది.

## అస్సాంలో భారీ భూకంపం పలువురికి గాయాలు



గువాహటి/మోరిగావ్, జనవరి 05 (నిజాయితీ) :

సెంట్రల్ అస్సాంలో మోరిగావ్ జిల్లాలో సోమవారం తెల్లవారు జామున 4.17 గంటలకు 5.1 తీవ్రతతో భూకంపం సంభవించింది. భూ అంతర్భాగంలో 50 కిమీ లోతులో భూకంప కేంద్రం ఉన్నట్టు అధికారులు గుర్తించారు. దీని ప్రభావం కేవలం అస్సాంకే పరిమితం కాకుండా మేఘాలయ, మణిపూర్, పశ్చిమబెంగాల్‌తోపాటు భూటాన్, బంగ్లాదేశ్ సరిహద్దుల్లోనూ కనిపించింది. గాఢ నిద్రలో ఉండగా ఈ భూకంపం సంభవించడంతో ప్రజలు భయంతో పరుగులు తీశారు. మోరిగావ్‌లో కొంతమంది గాయపడ్డారు. మిఖిర్‌భేటా సర్కిల్ లోని నా డల్బోరి గ్రామంలో 80 ఏళ్ల జోయ్ మోతీ దేవ్రీ , మనోజ్‌కుమార్ అనే ఇద్దరు గాయపడ్డారు. వారిని ఆస్పత్రికి తరలించారు. ఇళ్లల్లో వస్తువులు చెల్లాచెదురయ్యాయి.

## 'సర్'కు వ్యతిరేకంగా కోర్టుకు వెళ్తా: మమతా బెనర్జీ



వెస్ట్ బెంగాల్, జనవరి 05 (నిజాయితీ) :

రాష్ట్రంలో ప్రస్తుతం ఎన్నికల కమిషన్ కొనసాగిస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ (సర్)కు వ్యతిరేకంగా మంగళవారం కోర్టుకు వెళ్తానని ముఖ్యమంత్రి మమతాబెనర్జీ సోమవారం హెచ్చరించారు. ఈ ప్రక్రియ భయాందోళనలు వేధింపు, ఏకపక్ష నిర్ణయాలతో మరణాలకు, అస్వస్థులై ఆస్పత్రి పాలవ్వడానికి దారి తీస్తోందని ఆమె ఆరోపించారు. దక్షిణ 24 పరగణాల్లో సగర్ ఐలాండ్ లో బహిరంగ సభలో ఆమె మాట్లాడుతూ ఓటర్ల జాబితాల్లోంచి ఎలాంటి సరైన కారణాలు లేకుండా ఓటర్ల పేర్లను ఏకపక్ష నిర్ణయాలతో తొలగిస్తున్నారని , దీంతో సాధారణంగా జరగాల్సిన ఈ ప్రక్రియ రానున్న అసెంబ్లీ ఎన్నికలకు ముందు భయాందోళనలకు దారి తీస్తోందని విమర్శించారు. ఈ అమానవీయ విధానం, ఎస్‌ఐఆర్ వల్ల అనేక మంది మరణాలకు దారి తీయడం వీటన్నిటికీ వ్యతిరేకంగా మంగళవారం కోర్టుకు వెళ్తానని అప్పటికీ ఈ ప్రక్రియ సాగుతుంటే సుప్రీం కోర్టుకైనా సరే వెళ్తానని, తాను కూడా శిక్షణ పొందిన న్యాయవాదినేనని మమతాబెనర్జీ పేర్కొన్నారు.

మంగళవారం
జనవరి 06, 2026
TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితి
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



## క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన సర్పంచ్



**తెల్కపల్లి, జనవరి 05 (నిజాయితి) :** నూతనంగా ఏర్పాటు చేసిన క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను తెల్కపల్లి మేజర్ గ్రామపంచాయతి సర్పంచ్ కొమ్ము చంద్రశేఖర్ (ఎల్ఐసి శేఖర్) బ్యాట్ కొట్టి ప్రారంభించారు. ఈ తెల్కపల్లి ప్రీమియర్ లీగ్ సీసన్ 4వ క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొంటున్న క్రీడాకారులకు జట్టుల ప్రకారం కరచాలనం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట ఉపసర్పంచ్ వారణాసి శ్రీనివాసులు, వార్డు సభ్యులు, క్రీడా అభిమానులు, అధిక సంఖ్యలో యువకులు ఉన్నారు.

## ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాలలో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్




**నాగర్‌కర్నూల్, జనవరి 05 (నిజాయితి) :** ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాలలో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్‌నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగర్ కర్నూల్ తాసిల్దార్ తబితా రాణి హాజరై ఫుడ్ ఫెస్టివల్‌ను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో విద్యార్థులు ఏర్పాటు చేసిన సుమారు 50 వరకు ఫుడ్ స్టాల్స్‌ను తాసిల్దార్ సందర్శించి, వివిధ రకాల వంటకాలను పరిశీలించారు. ఉత్సాహంగా ఫుడ్ ఫెస్టివల్‌లో పాల్గొన్న విద్యార్థులను ఆమె అభినందించారు. ఫుడ్ ఫెస్టివల్‌లో విద్యార్థులు ఏర్పాటు చేసిన విభిన్న ఆహార స్టాల్స్ అతిథులు, సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకతతో పాటు వ్యాపార నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయని ప్రిన్సిపల్ డాక్టర్ గీతాంజలి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐడి కళాశాల ప్రిన్సిపల్ మదన్ మోహన్, పాలెం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రాములు, వివిధ కళాశాలలకు చెందిన అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## పాపగల్ సర్పంచ్‌కి సన్మానం



**తాడూర్, జనవరి 05 (నిజాయితి) :** నాగర్‌కర్నూల్ జిల్లా తాడూర్ మండలం పాపగల్ గ్రామ సర్పంచ్ సల్వాది కురుమయ్య ను, నాలుగో వార్డ్ నెంబర్ పిల్లి శివలింగంను మాలల సంఘం నేతలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ అవకాశం కల్పించిన మాలల సంఘం నేతలకు, పాపగల్ గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## సామ్రాజ్యవాదం విస్తరణలో భాగమే వెనిజులాపై దాడి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ




**నాగర్‌కర్నూల్, జనవరి 05 (నిజాయితి) :** సామ్రాజ్యవాదం విస్తరణలో భాగమే వెనిజులాపై దాడిశి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహవెనిజులా దేశ సార్వ భూమత్వాన్ని హరించే విధంగా, అలాగే అధ్యక్షుడు నికోలస్ మధురో, ఆయన కుటుంబ భద్రతకు ముప్పుగా మారిన అమెరికా సైనిక చర్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. వెనిజులా అంతర్గత వ్యవహారాల్లో విదేశీయుక్యం ఆపాలని కోరారు ట్రంపు ప్రధాన ఉద్దేశం వెనిజులాలో ఉన్న చమురు ఉత్పత్తులను స్వాధీనం చేసుకోవడమే గాని డ్రగ్స్ ఆరోపణలు నిజం కావు ఇలాంటి చర్యలు ప్రతి ఒక్కరం ఖండించాల్సిందేనని ఆయన అన్నారు కానీ కేంద్ర ప్రభుత్వం నుండి ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన రాకపోవడం గమనార్హం అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం దేశంలో కొనసాగిస్తున్నటువంటి ఆపరేషన్ కగార్ కూడా రాజ్యాంగానికి విరుద్ధమని మావోయిస్టులు చర్చలకు సిద్ధమని ప్రకటించిన కూడా చర్చలు చేయకుండా మావోయిస్టులను చంపడం సరైన పద్ధతి కాదని దీని వెనుక అసలు కారణం చత్తీస్గడ్ రాష్ట్రంలోని అడవులలో చాలా విలువైన ఖనిజ సంపద ఉన్నందున ఆ ఖనిజ సంపదను మోడీ మిత్రులైనటువంటి ఆదాని అంబానీలకు కట్టబెట్టడమే కేంద్ర ప్రభుత్వం ప్రధాన ఉద్దేశం చత్తీస్గడ్ రాష్ట్రంలో 38 శాతం గిరిజనులు ఉండటం వారందరూ కూడా అడవులలోని జీవనం సాగిస్తున్నారు వారు ఈ ఖనిజ సంపదను కార్పొరేట్లకు ఇవ్వకుండా ఆ గిరిజనులకు మావోయిస్టుల మద్దతు ఉండడమే ఆపరేషన్ కగార్ కు కారణమని కావున మావోయిస్టులను అంతమొందిస్తే దేశ సంపదను ఆదాని అంబానీ మిత్రులకు పంచడం ఈజీ అవుతుందని వారు పేర్కొన్నారు. నంబాల కేశవరావు చంపిన తర్వాత చత్తీస్గడ్ అడవులలో ఖనిజాలను తోవ్వుకోవడానికి ఆదానికి 20 లక్షల ఎకరాలు అంబానికి 15 లక్షల ఎకరాలు ముట్ట చెప్పడం జరిగిందని ఆయన అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్‌మాట్లాడుతూ సిపిఐ శతజయంతి ఉత్సవాల ముగింపులో భాగంగా ఈనెల 18వ తేదీన ఖమ్మంలో జరగనున్న భారీ బహిరంగ సభకు జిల్లా నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు ఈ సమావేశానికి బొల్లెద్దుల శ్రీనివాస్ అధ్యక్షత వహించగా రాష్ట్ర సమితి సభ్యులు ఆనంద్ జి, కే కేశవులు గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు టీ నరసింహ, ఈర్ల చంద్రమౌళి, ఆర్ ఇందిరమ్మ, కౌన్సిల్ సభ్యులు తుమ్మల శివుడు, రవీందర్, బండి లక్ష్మీపతి, శివశంకర్, మర్యాద వెంకటయ్య, కుతుబుద్దిన్, కిరణ్ కుమార్, పరశురాములు, గోపాల్ ,గడ్డం శ్రీను, మధు గౌడ్, ప్రేమ్ కుమార్, నరేష్, తదితరులు పాల్గొన్నారు

## నేటి ప్రజావాణి కి 31 ఫిర్యాదులు...



**నాగర్‌కర్నూల్, జనవరి 05 (నిజాయితి) :** నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ పి అమరేందర్, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ పి. అమరేందర్ స్వీకరించారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 31 ఫిర్యాదులు అందాయని తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్(రెవిన్యూ ) పి అమరేందర్, మాట్లాడుతూ... వివిధ శాఖల పరిధిలో ఉన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందజేస్తున్న వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు బాధ్యతతో పనిచేయాలని సూచించారు. కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ కలెక్టరేట్ విభాగాల సుపరిండెంట్లు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అమెరికన్ సామ్రాజ్యవాద దాడులను వ్యతిరేకించండి: సిఐటీయూ




**గద్వాల, జనవరి 05 (నిజాయితి) :** అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తూ, ప్రపంచ శాంతికి విఘాతం కలిగిస్తున్న అమెరికన్ సామ్రాజ్యవాద దాడులను కార్మిక వర్గం వ్యతిరేకించాలని సిఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. అఖిల భారత కమిటీ పిలుపుమేరకు వెనిజులాపై అమెరికా చేసిన దాడులకు వ్యతిరేకంగా సోమవారం జిల్లా కేంద్రంలోని స్థానిక పాత బస్టాండ్ లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనిజులా దేశం పై దాడి చేసి ఆ దేశ అధ్యక్షుడు, అతని భార్యను అరెస్టు చేసి అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించిన అమెరికన్ సామ్రాజ్యవాదాన్ని కార్మిక వర్గం వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. అమెరికా వెనిజులా దేశంలో ఉన్న చమురు నిల్వలపై ఆధిపత్యం కోసం, ఆ దేశాన్ని అన్ని రకాలుగా ఇబ్బందులకు గురి చేసిందని అన్నారు. అనేక రకాల ఆంక్షలు విధించి దేశాన్ని ఆర్థిక దిగ్బంధనం చేసిందని విమర్శించారు. ఎలాంటి హెచ్చరికలు లేకుండా చేసిన దాడుల వల్ల అనేక మంది సాధారణ పౌరులు తమ ప్రాణాలను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆర్థిక కార్యకలాపాలు మందగించిపోయాయని అన్నారు. ఒక దేశ సార్వభౌమాధికారాన్ని దెబ్బతీస్తూ,ఆ దేశంలో పై దాడులు చేస్తూ దేశ నాయకులను అపహరించడం ఏంటని ప్రశ్నించారు. అమెరికా తాను చేసిన దాడుల పట్ల ఎటువంటి పశ్చాతాపం లేకుండా, ఇతర దేశాలపై కూడా తన మాట ప్రకారం నడుచుకోకపోతే ఇదే పరిణామాలు ఎదురవుతాయని వ్యాఖ్యానించడం, వెనిజులా దేశంలో సైతం తాము చెప్పినట్టుగానే పాలన నడుచుకోవాలని అనటం ముమ్మాటికి నియంతృత్వమేనని అన్నారు. ప్రపంచంపై ఆధిపత్యం కోసం తహతహలాడుతూ, ప్రపంచ దేశాలలో ఉన్న సహజ వనరుల కోసం చేస్తున్న ఈ ఆదిపత్య పోరును ప్రపంచవ్యాప్తంగా ఉన్న శాంతికాముకులు వ్యతిరేకించాలని కోరారు. అమెరికా చేస్తున్న సామ్రాజ్యవాద యుద్ధాల వల్ల ఆకలి, పేదరికం,నిరుద్యోగం వంటి సమస్యలు వస్తాయన్నారు. ప్రపంచ వృద్ధి సైతం మందగిస్తుందని అన్నారు. ప్రపంచీకరణ విధానాల వల్ల ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలతో పాటు మన దేశం కూడా ఆ ప్రభావానికి గురి అవుతున్నదని, అమెరికా చేస్తున్న వలసవాద సామ్రాజ్యవాద దాడులను వ్యతిరేకించాలని, ప్రపంచ శాంతి కోసం జరిగే పోరాటాలలో కార్మికులు భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికులు రఘు,రంగన్న, రామాంజనేయులు,మజ్జిగ ఆంజనేయులు,బాబన్న,మల్లేష్, రామక్రిష్ణ ,నరేష్, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కన్వీనర్‌గా దేరంగుల శేఖర్



**చారకొండ, జనవరి 05 (నిజాయితి) :** కాంగ్రెస్ పార్టీ (న్యాయం, మానవ హక్కుల, సమాచార హక్కు)లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ గా చంద్రయాన్ పల్లి గ్రామానికి చెందిన న్యాయవాది దేరంగుల శేఖర్ ను నియమిస్తూ పిసిసి లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ సోమవారం ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా దేరంగుల శేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా ఉస్మానియా యూనివర్సిటీ ఎన్ఎస్ యూఐ అధ్యక్షుడిగా చురుకైన పాత్ర చేపట్టి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో న్యాయవాద వృత్తిలో పట్టా పొంది కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చిత్తశుద్ధితో పనిచేసిన సేవలను గుర్తించి తనను కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ గా నియమించారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా తన నియమాకానికి సహకరించిన స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి,ఎంపి మల్లురవి,కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అభినందించిన వంశీచంద్ రెడ్డికాంగ్రెస్ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ గా నియమితులైన దేరంగుల శేఖర్ సోమవారం సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన సందర్భంగా శేఖర్ ను శాలువా కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతీలాల్ నాయక్,కిసాన్ సెల్ తాలూకా అధ్యక్షులు పర్వత్ రెడ్డి,యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పుస్తకాల రాహుల్, తక్కళ్ళపల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌యుపిపిటిఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ




**నాగర్‌కర్నూల్, జనవరి 05 (నిజాయితి):** సోమవారం రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ (ఆర్‌యుపిపిటిఎస్) నాగర్ కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో 2026 సంవత్సరపు నూతన క్యాలెండర్ను మన జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ చేత ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ పండితులందరూ కూడా తమ యొక్క పాఠశాలలో భాషకు సంబంధించినటువంటి అన్ని అంశాలలో విద్యార్థులు భాషల పట్ల అభిమానం పెంచుకుంటేనే మిగతా సబ్జెక్టులను కూడా సులువుగా అర్థం చేసుకోవడానికి వీలు ఉంటుందని వారు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బి. ఇ విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాసులు, మాట్లాడుతూ ఈరోజు మన గవర్నమెంట్ పాఠశాలలో భాషా ఉపాధ్యాయులు భాషల పట్ల చాలా అద్భుతంగా అభివృద్ధిని కలిగిస్తున్నారని తెలియజేయడం జరిగింది. ఈ భాషల వలన విద్యార్థులు ఎన్నో సమాజానికి సంబంధించిన మంచి మంచి విషయాలను వారు తెలుసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. అదేవిధంగా సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఉపాధ్యాయులకు ఉద్యోగులకు పిఆర్సిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాషా ఉపాధ్యాయులు మల్లయ్య, శ్రీనివాస్ గౌడ్, కురుమూర్తి, గోపాల చారి, లక్ష్మయ్య, రాజు నాయక్, రామచంద్రం, తగిలి శ్రీను ,సుదర్శన్, విష్ణు, శేఖర్, భాస్కర్, అదేవిధంగా డిఇఓ కార్యాలయ సిబ్బంది నాగేంద్రం, వెంకటేశ్వర్లు శెట్టి, కిరణ్ కుమార్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## వెనిజులా పై దాడి, మధుర దంపతుల అరెస్టు నీచం : ఏఐవైఎఫ్




**వనపర్తి, జనవరి 05 (నిజాయితి) :** వెనిజులా దేశం పై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దాడి చేసి ఆ దేశ అధ్యక్షుడు మధురో, ఆయన భార్యను అరెస్టు చేయటం నీచమని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి కుతుబ్ విమర్శించారు. దాడి అరెస్టుపై అమరచింత మండల కేంద్రంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పోస్టర్లు ధరించి నిరసన తెలిపారు. వెనుజుల దేశ సార్వభౌమత్వాన్ని హరించటం ప్రజాస్వామ్యమని వెంటనే మధుర దంపతులను విడుదల చేసి ఆదేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వెనుజులాలో అత్యధికంగా చమురు నిల్వలు ఉన్నాయని వాటిని దోచుకునేందుకు కుట్ర పన్నారన్నారు. అమెరికా సామ్రాజ్యవాద పోకడలను ప్రపంచ ప్రజలందరూ ఖండించాలని కోరారు. అమెరికా సామ్రాజ్యవాదం పై పోరాడేందుకు ప్రజల సిద్ధం కావాలని కోరారు. వెనిజులా దేశాన్ని ఆక్రమించిన ట్రంప్ ఆ దేశాన్ని పరిపాలించే హక్కు తమకే ఉందని చెప్పటం దుర్మార్గమన్నారు. మరో మూడు దేశాల ఆక్రమణకు మళ్లీ సిద్ధమయ్యారని ప్రపంచ దేశాల ప్రజలు తిప్పి కొట్టాలన్నారు. ప్రణీత్ ,నితిన్ , మార్టిన్ తదితరులు పాల్గొన్నారు.

# కవిత ఆరోపణలు చర్యలు తీసుకోని సీఎం: టీ బీజేపీ చీఫ్



**హైదరాబాద్, జనవరి 05:** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పార్టీ స్థాపించే అంశం ఆమె వ్యక్తిగతమని టీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు మాట్లాడుతూ.. రాజకీయ పార్టీ పెట్టే స్వేచ్ఛ అందరికీ ఉంటుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్, హరీష్ రావు, కేటీఆర్‌పై కవిత ఆరోపణల ఆధారంగా ఎందుకు చర్యలు తీసుకోవట్లేదంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించారు. అందుకు సంబంధించిన ఆధారాలు ఇవ్వడానికి కవిత సిద్ధంగా ఉన్నా.. చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య అంతర్గత ఒప్పందం కుదిరిందని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్‌ను కాపాడుతోంది.. సీఎం రేవంత్‌రెడ్డేనని బీజేపీ చీఫ్ రాంచందర్ రావు ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీలు రెండు ఒక్కటే అనడం ఎమ్మెల్సీ కవిత అవగాహనా లోపమని తెలిపారు. సోమవారం నాడు శాసన మండలికి కల్వకుంట్ల కవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. మండలిలో తనది ఇదే చివరి ప్రసంగమని కన్నీరు పెట్టుకున్నారు. ఒక వ్యక్తిగా బయటకు వెళ్తున్నానని.. బలమైన శక్తిగా తాను మళ్లీ చట్ట సభల్లోకి వస్తానంటూ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తన రాజకీయ భవిష్యత్‌తోపాటు తాను ఎదుర్కొన్న పరిస్థితులు, బీఆర్ఎస్ పార్టీపై కవిత హాట్ కామెంట్స్ చేశారు. తన రాజీనామాను ఆమోదించాలంటూ మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి ఈ సందర్భంగా కవిత విజ్ఞప్తి చేశారు.

# చివరి ప్రసంగమంటూ బీఆర్ఎస్‌పై బాంబ్ పేల్చిన కవిత



**హైదరాబాద్, జనవరి 5:** శాసనమండలిలో ఇదే తన చివరి ప్రసంగం అంటూ మాట్లాడిన ఎమ్మెల్సీ కవిత.. సంచలన కామెంట్స్ చేశారు. ఒక వ్యక్తిగా బయటకు వెళ్తున్నానని.. బలమైన శక్తిగా మళ్లీ చట్ట సభల్లోకి వస్తానంటూ కవిత శపథం చేశారు. తన రాజీనామాను ఆమోదించాలంటూ మండలి ఛైర్మన్‌కు కవిత విజ్ఞప్తి చేశారు. సోమవారం నాడు తెలంగాణ శాసనమండలి సమావేశాలకు కవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ఆమె.. ఇదే తన చివరి ప్రసంగం అంటూ కన్నీరు పెట్టుకున్నారు. ఇదే సమయంలో తన రాజకీయ భవిష్యత్‌పై, తాను ఎదుర్కొన్న పరిస్థితులపై, బీఆర్ఎస్ పార్టీపై హాట్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ పార్టీపై ఊహించని రీతిలో విరుచుకుపడ్డారు కవిత. తన కింద నాయకులు చేస్తోన్న దురాగతాలను కేసీఆర్ గమనించడం లేదన్నారు. టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస్‌గా మార్చటాన్ని తాను అంగీకరించలేదన్నారు కవిత. తెలంగాణలో ఏం సాధించిందని.. బీఆర్ఎస్ జాతీయ రాజకీయాలకు వెళ్లిందంటూ తీవ్ర వ్యాఖ్యలతో విరుచుకుపడ్డారు కవిత. బీజేపీ తనను జైలుకు పంపితే.. బీఆర్ఎస్ నాయకులు తనకు అండగా నిలవలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒంటరిగా మూడేళ్లు ఈడీతో తాను పోరాటం చేశానన్నారు. పార్టీ అధినేత కేసీఆర్‌ను విమర్శిస్తే పెద్ద నాయకులు ఎందుకు మాట్లాడటం లేదంటూ కవిత సూటిగా ప్రశ్నించారు. కేసీఆర్‌ను కాపాడుకోలేని పార్టీ ఉంటే ఎంత? పోతే ఎంత? అని అన్నారు. హరీష్ రావు అవినీతి పరుడంటూ కవిత ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ పార్టీ రాజ్యాంగం పెద్ద జోక్ అని సెటైర్లు వేశారు. పార్టీ నడిపే పద్ధతి ఇది కాదని.. నైతికత లేని పార్టీ బీఆర్ఎస్ అంటూ శాసనమండలి సాక్షిగా దుమ్మెత్తిపోశారు. కనీసం సంజాయిషీ కూడా అడగకుండా తనను సస్పెండ్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు కవిత. 'నా ఇద్దరి కొడుకుల మీద ఒట్టు వేసి చెప్తోన్న.. బీఆర్ఎస్‌తో నాది ఆస్తుల పంచాయితీ కాదు.. ఆత్మగౌరవ పంచాయితీ' అని కవిత స్పష్టం చేశారు. కవిత ఇంకా ఏమన్నారంటే..'ప్రశ్నిస్తే.. బీఆర్ఎస్ పార్టీలోని కొందరు నాపై కక్ష కట్టారు. బీఆర్ఎస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం లేదు. పదవుల కోసం బీఆర్ఎస్ పార్టీలోకి పోలేదు. పార్టీలో.. ప్రభుత్వంలో అవినీతిని ప్రశ్నించాను. సిద్దిపేట, సిరిసిల్లలో కట్టిన కలెక్టరేట్లు ఒక్క వర్షానికే మునిగిపోయాయి. ఉద్యమ కారులకు ఆర్థికసాయం చేద్దామంటే నా మాట వినలేదు. ఇసుక దందాల కోసమే నేరెళ్ల దురాగతం జరిగింది. తెలంగాణ వచ్చాక కూడా బోధన్ షుగర్ ఫ్యాక్టరీ తెరవకపోవటం అవమానకరం. సొంత సంస్థ జాగృతి ద్వారా తెలంగాణ ఉద్యమంలో పనిచేసి గుర్తింపు సంపాదించుకున్నాను. బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్‌లో విలీనం కావాల్సిన పరిస్థితి ఉంది. ఉద్యమకారులు మాటలు కేసీఆర్‌కు చేరనివ్వటం లేదు. నిజామాబాద్ ఎంపీఅబశ్రీశ్రీ టికెట్ కోసం బీఆర్ఎస్‌ను అడుక్కోలేదు. ఉద్యమంలో పార్టీలకు అతీతంగా కష్టపడ్డాను. తెలంగాణ జాగృతి సంస్థతో రాజకీయాల్లోకి వచ్చాను. బతుకమ్మ పండుగను ముందుకు తీసుకెళ్లాను. సెప్టెంబర్ 3న ఛైర్మన్ ఫార్మాట్‌లో రాజీనామా చేశాను. నీళ్ళ విషంలో గత పాలకులు చేస్తోన్న తప్పునే.. ప్రస్తుత పాలకులు చేస్తున్నారు.' అంటూ సంచలన కామెంట్స్ చేశారు కవిత.

# తెలంగాణ మహిళలకు గుడ్‌న్యూస్ వారికి కూడా ప్రత్యేక సంఘాలు



**హైదరాబాద్, జనవరి 5:** తెలంగాణ మహిళా శిశు సంక్షమ శాఖ మంత్రి సీతక్క కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో కిశోర బాలికలు, వృద్ధులు, దివ్యా ంగులకు ప్రత్యేక మహిళా స్వయం సహాయక సంఘాలను ఏర్పా టు చేస్తున్నట్లు ప్రకటించారు. తెలంగాణలో మహిళా సాధికా రతకు సంక్షమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా.. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం కృషి చేస్తున్నామని తెలిపా రు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నాల్గవ రోజు ప్రారంభం కాగా.. సభ మొదలైన వెంటనే స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రశ్నోత్తరాలను చేపట్టారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటుపై సభ్యులు ప్రశ్న అడగగా.. మంత్రి సీతక్క ఈ మేరకు సమాధానం చెప్పారు. మహిళా సంఘాల్లో 15 ఏళ్లు దాటిన అమ్మాయిలు. తెలంగాణలో ప్రతి మహిళ స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉండాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పం మంత్రి సీతక్క చెప్పారు. అందుకోసమే రాష్ట్రంలో 15 సంవత్సరాలు దాటిన బాలికల, వృద్ధుల వరకూ మహిళా సంఘాల్లో సభ్యులుగా చేర్చుతున్నామని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా బతుకమ్మ పండుగకు పంపిణీ చేయాల్సి ఉచిత చీరలు ఎందుకు ఆలస్యమయ్యాయో తెలిపారు మంత్రి సీతక్క. రాష్ట్రంలోని మహిళలందరికీ ఇందిరమ్మ చీరలు ఇవ్వాలని భావించామని చెప్పిన మంత్రి.. ఉత్పత్తి ఆలస్యం కారణంగా పట్టణ ప్రాంతాల్లో పంపిణీ ఆగిపోయిందన్నారు. క్యాంటీన్లు పెట్టుకోవడానికి సహాయం. మహిళా సంఘాలు ముందుకు వస్తే.. ఆసుపత్రులు కాలేజీలు, ఆలయాలు వంటి రద్దీ ప్రాంతాల్లో.. క్యాంటీన్, పాల బూత్, కిరాణ షాపులు వంటి ఏర్పాటు చేసుకు నేందుకు ప్రభుత్వం తరఫున మద్దతు ఇస్తామని మంత్రి సీతక్క చెప్పారు. కాగా, యాదగిరిగుట్ట వద్ద స్వయం సహాయక సంఘా ల చేత క్యాంటీన్‌తో పాటు.. ఇతర దుకాణాలను ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ నుంచి ప్రతిపాదనలు తీసుకుంటామని చెప్పారు. మహిళల సాధికారత కోసం ప్రభుత్వం ఈ మేరకు వినూత్న కార్యక్రమాలు చేపడుతోందని.. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని మహిళలు.. మహిళా సంఘాల్లో చేరాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. కాగా, సోమవారం (జనవరి 5) అసెంబ్లీలో పలు కీలక గెజిట్ నోటిఫికేషన్లను ప్రభుత్వం సభ ముందు పెట్టనుంది. తెలంగాణ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ పెండింగ్ వార్షిక నివేదికలను శాసనసభ్యులకు ప్రభుత్వం అందించనుంది. అంతేకాకుండా తెలంగాణ విశ్వవిద్యాలయాల సవరణ బిల్లు, జీఎస్టీ సవరణ బిల్లులపై చర్చించి శాసనసభ ఆమోదించనుంది. ఆ తర్వాత హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్ విధానంపై సభలో చర్చ జరుగనుంది.

# ఊరెళ్లే ముందు పోలీసులకు సమాచారం ఇవ్వండి



**హైదరాబాద్, జనవరి 5:** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సొంత ఊర్లకు వెళ్లే హైదరాబాద్ నగరవాసులకు పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ కీలక సూచనలు చేశారు. ఎక్కువ రోజులు ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే వారు ప్రయాణానికి ముందే తప్పనిసరిగా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ మేరకు 'ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పోస్టు చేసిన సీపీ సజ్జనార్, పండుగ సెలవుల సమయంలో చాలా కుటుంబాలు ఊర్లకు వెళ్తాయని, ఇదే అవకాశంగా భావించి దొంగలు చోరీలకు పాల్పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రయాణానికి ముందు సమీప పోలీస్ స్టేషన్‌లో లేదా బీట్ ఆఫీసర్‌కు సమాచారం అందిస్తే, ఆయా ఇళ్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే సమయంలో నగదు, బంగారం వంటి విలువైన వస్తువులను ఇంట్లో ఉంచవద్దని సీపీ సూచించారు. అవి బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవడం ఉత్తమమని తెలిపారు. ఈ చిన్న జాగ్రత్తలతో పండుగను ప్రశాంతంగా, భద్రంగా జరుపుకోవచ్చని అన్నారు. నేరాలు జరిగిన తర్వాత చర్యలు తీసుకోవడమే కాకుండా, ముందుగానే నేరాలను నివారించడం కూడా ఆధునిక పోలీసింగ్‌లో భాగమని సజ్జనార్ స్పష్టం చేశారు. ప్రజల ఆస్తుల భద్రతకు హైదరాబాద్ పోలీస్ శాఖ కట్టుబడి ఉందని, ఇందుకు ప్రజల సహకారం కూడా అవసరమని తెలిపారు. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్ 100కు కాల్ చేయాలని సీపీ సజ్జనార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణలో జనసేన దూకుడు పాత కమిటీలు రద్దు




జనసేన పార్టీ,
తెలంగాణ రాష్ట్రం
05-01-2026
తెలంగాణ రాష్ట్ర జనసేన కమిటీల స్థానంలో
అడ్ హాక్ కమిటీల నియామకం

**హైదరాబాద్ :** తెలంగాణ గడ్డపై జనసేన పార్టీని క్షేత్రస్థాయి నుంచి పునర్ని ర్మించే దిశగా ఆ పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో పార్టీ యంత్రాంగాన్ని మరింత పటిష్టం చేయడమే లక్ష్యంగా ప్రస్తుతం ఉన్న అన్ని కమిటీలను రద్దు చేస్తూ సంచలన ఆదేశాలు జారీ చేశారు. పార్టీని సంస్థాగతంగా ప్రక్షళన చేసి, చురుకైన నాయ కత్వాన్ని వెలికితీసేందుకు పవన్ కల్యాణ్ వేసిన ఈ అడుగు ఇప్పు డు రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి వెల్లడించిన వివరాల ప్రకారం.. గ్రేటర్ హైదరాబాద్ , వీరమహిళ, యువజన మరియు విద్యార్థి విభాగాలకు సంబంధించిన పాత కమిటీలన్నీ తక్షణమే రద్దయ్యాయి. వీటి స్థానంలో 30 రోజుల కాలపరిమితితో తాత్కాలికంగా 'అడ్ హాక్ట కమిటీలను నియమించారు. ఈ తాత్కాలిక కమిటీలకు పార్టీ హైకమాండ్ ఒక స్పష్టమైన మరియు సవాలుతో కూడిన లక్ష్యన్ని నిర్దేశించింది. వచ్చే నెల రోజుల్లో ఈ అడ్ హాక్ కమిటీ సభ్యులు తెలంగాణలోని ప్రతి నియోజకవర్గంతో పాటు, జీహెచ్ఎంసీ పరిధిలోని 300 వార్డుల్లో క్షేత్రస్థాయి పర్యటనలు చేయనున్నారు. ప్రతి వార్డులో పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండే కనీసం ఐదుగురు చురుకైన కార్యకర్తలను గుర్తించి, వారి జాబితాను పార్టీ ప్రధాన కార్యాలయానికి అందజేయాల్సి ఉంటుంది. ఈ వడపోత ప్రక్రియ ద్వారా నిజమైన కష్టపడే కార్యకర్తలకు గుర్తింపునిస్తూ, రాష్ట్రవ్యాప్తంగా ఒక బలమైన కేడర్‌ను సిద్ధం చేయడమే జనసేన వ్యూహం. అడ్ హాక్ కమిటీలు సమర్పించే నివేదికల ఆధారంగా, తెలంగాణలో త్వరలోనే కొత్త శాశ్వత కమిటీలను ప్రకటించనున్నారు. కేవలం నామమాత్రపు పదవులకే పరిమితం కాకుండా, ప్రజల్లో ఉంటూ పార్టీ గళాన్ని వినిపించే బలమైన నాయకత్వాన్ని వార్డు స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నిర్మించాలని పవన్ కల్యాణ్ భావిస్తున్నారు. ఈ భారీ ప్రక్షళన ద్వారా తెలంగాణలో జనసేనకు కొత్త ఊపిరి పోయడమే కాకుండా, రాబోయే రాజకీయ సవాళ్లకు పార్టీని సర్వసన్నద్ధం చేసేలా ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి.

# రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలి : సీనియర్ సివిల్ జడ్జి సురేశ్




**కోదాడ 05 :** రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని సీనియర్ సివిల్ జడ్జి _.సురేశ్ అన్నారు. సోమవారం రోడ్డు భద్రతా దినోత్సవ సందర్భంగా కోదాడ పట్టణంలో ప్రధాన రహదారిపై మండల లీగల్ సెల్ ఆధ్వర్యంలో న్యాయవాదులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. (రాష్ట్ర న్యాయ సేవాధి కార సంస్థ పిలుపు మేరకు రోడ్డు సురక్ష అభియాన్‌లో భాగంగా రోడ్డు భద్రత, చట్టపరమైన అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. రోడ్డు సేఫ్టీ పద్ధతులు పాటించాలన్నారు. రహదారికి ఎడమ వైపున డ్రైవ్ చేయాలని, మద్యం సేవించి గాని, ట్రిపుల్ రైడ్ గాని చేయరాదన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా నిబంధనలు పాటించాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి_.భవ్య, 1వ, 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జీలు ఎండీ.ఉమర్, ఎస్డీ జాకీయా సుల్తానా, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ సీహెచ్ సత్యనారాయణ, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షలు ఉయ్యాల నర్సయ్య, యడ్లపల్లి వెంకటేశ్వరరావు, కోడూరు వెంకటేశ్వరరావు, చలం,గట్ల నర్సింహారావు, ఎస్‌కే.రహీం, పాషా, బండి వీరభద్రరావు, ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ గంట సత్యనారాయణ, కోర్టు, పోలీసు సిబ్బంది, మండల లీగల్ సర్వీస్ కమిటీ సిబ్బంది మౌనిక, ఫర్వీన్, శైలజ, వాలంటీర్లు మజార్, సైదమ్మ, విజయరావు, కోటయ్య పాల్గొన్నారు.

# ఇల్లెందు మున్సిపాలిటీ ఓటరు జాబితాపై అభ్యంతరాల స్వీకరణ



**ఇల్లెందు, జనవరి 05 :** ఇల్లెందు మున్సిపాలిటీ పరిధి ఓటఅబశ్రీశ్రీరు జాబితాపై వార్డుల వారీగా ఏమైనా అభ్యంతరాలు ఉంటే రాతపూర్వకంగా ఫిర్యాదు చేయాలని మున్సి పాలిటీ కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ అన్నారు. సోమవారం ఇల్లెందు మున్సిపా లిటీ కార్యాలయంలో నిర్వహించిన అన్ని రాజకీయ పార్టీల నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పురపాలక ఎలక్షన్ కోసం ఈ నెల 1వ తేదీన ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితాపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. వార్డుల వారీగా ఓటర్ లిస్టులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 9వ తేదీలోపు రాతపూర్వకంగా ఫిర్యాదు చేయాలని సూచిం చారు. ఎఅనంతఅబశ్రీశ్రీరం మళ్లీ నూతన లిస్ట్ ప్రకటి స్తామని, కావున స్థానిక నాయకులందరూ గమనించాలని సహకరించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ మేనేజర్ అంకుషావలి, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం ఉత్పత్తిలో మనమే నెంబర్ వన్ రెండో స్థానానికి చైనా



**ఆదిలాబాద్ జిల్లా :** రైతు సమస్యలు పరిష్కరించకపోతే ప్రాణ త్యాగానికైనా సిద్ధం. కాంగ్రెస్ ఎంపీ, ఎమ్మెల్యేలకు రైతుల గురించి పట్టింపు లేదని మాజీ మంత్రి జోగు రామన్న విమర్శించారు. ఎంపీ, ఎమ్మెల్యేలకు రైతుల సమస్యలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి బాటలోనే బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు కూడా నడుస్తు న్నారని అన్నారు. రంగు మారిన సోయాబీన్ కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులు సోమవారం నాడు కలెక్టరేట్‌ను ముట్టడించారు. కలెక్టరేట్ గేటు ముందు బైఠాయించి ఆందోళనలు చేపట్టారు. పంట కొనుగోలు చేసేంత వరకు ఆందోళనలు చేస్తామని ప్రకటించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంటలు కొనుగోలు చేయడం లేదని మాజీ మంత్రి జోగు రామన్న తెలిపారు. కలెక్టరైనా పంటలను కొనుగోలు చేయాలని కోరారు. 1300 క్వింటాళ్ల సోయాబీన్ మార్కెట్ యార్డులో ఉందని పేర్కొన్నారు. ఇప్పటికైనా రైతు సంఘాలతో కలెక్టర్ మాట్లాడాలన్నారు. బేల మార్కెట్‌లో రైతుల పరిస్థితి ఘోరంగా ఉందని అన్నారు. కలెక్టర్‌కు కూడా చీమకుట్టినట్లుగా లేదని మండిపడ్డారు. యూరియా యాప్ పెట్టారు.. కానీ షాపుల్లోనే యూరియా లేదని జోగు రామన్న విమర్శించారు. నాలుగు రోజుల నుంచి యూరియా బుక్ చేసినా దొరడకం లేదని తెలిపారు. రైతు సమస్యలు పరిష్కరించకపోతే ప్రాణ త్యాగానికైనా సిద్ధమని ప్రకటించారు. రైతుల సమస్యలపై ఆదిలాబాద్ జిల్లా బంద్‌కు పిలుపునిచ్చామని తెలిపారు. రేపటి బంద్‌తోనైనా మార్పు రాకపోతే కార్యాచరణను ప్రకటిస్తామని హెచ్చరించారు. రైతులు ఆత్మహత్యలు చేసుకోవద్దని సూచించారు.

# బతుకమ్మ, దసరా పండుగలకూ టోల్ మినహాయించాలి



**హైదరాబాద్ :** సంక్రాంతి పండుగకు ఏపీకి వెళ్లే ప్రయాణికుల రద్దీ దృష్ట్యా టోల్ గేట్ల వద్ద ఫీజు మినహా యించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఇటీవల కేంద్రానికి లేఖ రాసిన నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ స్పందించారు. దసరా, బతుకమ్మ పండుగ సమయంలో ట్రాఫిక్ కష్టాలు మీకు కనిపించ లేదా అని ఆయన్ను ప్రవ్నించారు. దసరా, బతుకమ్మ పండుగలకు కూడా టోల్ మినహాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలోని అన్ని టోల్ గేట్ల దగ్గర కూడా మినహాయింపు ఇవ్వాలని అన్నారు. సంక్రాంతి పండుగకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించడాన్ని స్వాగతిస్తున్నామని దేశపతి శ్రీనివాస్ తెలిపారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ద్వంద్వ వైఖరి, వివక్షతో వ్యవహరిస్తుందని ఆరోపించారు. సంక్రాంతి పండుగకు ఏపీకి వెళ్లే ప్రయాణికులకు టోల్ మినహాయింపు ఇవ్వాలని రాసినట్లుగానే.. తెలంగాణలో కూడా టోల్ మినహాయింపుపై కేంద్రానికి లేఖ రాయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి సూచించారు. సంక్రాంతి పండుగకు ఆంధ్రాకు వెళ్లే ప్రయాణికులకు పంతంగి, కొర్లపహాడ్ దగ్గర టోల్ మినహాయింపు ఇస్తున్నారని తెలిపారు. ఏపీలోని చిల్లకల్లు టోల్‌ప్లాజా దగ్గర కూడా వసూళ్లు ఆపాలని దేశపతి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. చిల్లకల్లు టోల్ డబ్బులను కూడా తెలంగాణ ఖజానా నుంచే చెల్లిస్తారా.. అనే విషయాన్ని స్పష్టంచేయాలన్నారు. ఆంధ్రాకు వెళ్లే రూట్‌లో టోల్ మినహాయింపు ఇచ్చినట్లే రాయలసీమకు వెళ్లే రూట్లలో ఎందుకు టోల్ మినహాయించలేదని దేశపతి శ్రీనివాస్ ప్రశ్నించారు. తెలంగాణ పండుగలకు కూడా టోల్ మినహాయించాలని డిమాండ్ చేశారు. దసరా, బతుకమ్మ పండుగల సమయంలో మీకు ట్రాఫిక్ కష్టాలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఓట్ల కోసం కాకుండా, అందర్నీ సమానంగా చూడాలని సూచించారు.

# పార్టీ కోసం పని చేసిన ప్రతీ ఒక్కరికి అవకాశాలు: నాగబాబు



**అమరావతి, జనవరి 05:** పార్టీ కోసం పని చేసిన ప్రతీ ఒక్కరికి అవకాశాలు వస్తాయని జనసేన ఎమ్మెల్సీ, ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి్ . నాగబాబు స్పష్టం చేశారు. సోమవారం రాజధాని అమరావతిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఎన్ఆర్ఐ జనసేన శ్రేణులతో నాగబాబు వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ.. గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి పెట్టిన గొప్ప నాయకుడు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అని అభివర్ణించారు.రాష్ట్రంలో 24వ స్థానంలో ఉన్న పంచాయతీరాజ్ శాఖను పవన్ కల్యాణ్.. మొదటి స్థానంలోకి తీసుకు వచ్చారని వివరించారు. కూటమి కలకాలం కలిసి ఉండాలని ప్రజలు భావిస్తు?న్నారని తెలిపారు. అందరం కలిసిమెలిసి రాష్ట్రాభివృద్ధి కోసం పని చేద్దామంటూ ప్రజలకు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నాగబాబు పిలుపునిచ్చారు.

# ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కీలక మైలురాయి




భోగాపురంలో నిర్మించిన అల్లూరి సీతారామరాజు గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో తొలి విమానం విజయవంతంగా ల్యాండ్ అయింది. ఢిల్లీ నుంచి వచ్చిన ఎయిర్ ఇండియా ూ320 ట్రయల్ ఫ్లైట్ రన్‌వే, నావిగేషన్, సిగ్నలింగ్ వ్యవస్థల పనితీరును పరీక్షించేందుకు నిర్వహించారు.పనులు తుది దశలో3.8 కిలోమీటర్ల పొడవైన రన్‌వేపై విమానం సురక్షితంగా దిగడంతో విమానాశ్రయ నిర్మాణ పనులు దాదాపు 97 శాతం పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. ఈ విమానంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సహా పలువురు అధికారులు ప్రయాణించారు.నారా లోకేశ్ స్పందనఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ, 2014ఉ19 ఎన్డీఏ హయాంలో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు 2026 జూన్ నాటికి వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉంటుందని తెలిపారు. ఇది ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కీలక మైలురాయి అని పేర్కొన్నారు. అలాగే ఇక్కడ ఏవియేషన్ ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటు చేయాలన్న ఆలోచన ఉందని వెల్లడించారు. ప్రాజెక్టు వివరాలుసుమారు రూ.4,592 కోట్ల వ్యయంతో, జీఎంఆర్ సంస్థ పీపీపీ విధానంలో ఈ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేస్తోంది. మొదటి దశలో ఏటా 60 లక్షల మంది ప్రయాణికులకు సేవలు అందించేలా రూపకల్పన చేశారు. వచ్చే 4ఉ5 నెలల్లోనే వాణిజ్య సేవలు ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.

# తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనాల కోలాహలం
## 5 రోజుల్లో 3.74 లక్షల మందికి శ్రీవారి దర్శనం!



**తిరుమల:** కలియుగ వైకుంఠం తిరుమల క్షేత్రం భక్తులతో కిటకిటలాడుతోంది. అత్యంత పవిత్రమైన వైకుంఠ ద్వార దర్శనాలు శ్రీవారి ఆలయంలో వైభవంగా కొనసాగుతున్నాయి. గత ఐదు రోజుల్లోనే సుమారు 3.74 లక్షల మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని పునీతులయ్యారు. నేడు ఆరో రోజు కూడా భక్తుల రద్దీ కొనసాగుతోంది. వైకుంఠ ద్వారం గుండా స్వామిని దర్శించుకోవడం పుణ్యప్రదమని భావించి, దేశం నలుమూలల నుండి భక్తులు భారీగా తరలివస్తున్నారు.సాధారణంగా వైకుంఠ ద్వార దర్శనాలకు ప్రత్యేక ఏర్పాట్లు ఉంటాయి. అయితే, టోకెన్లు లేని భక్తులను కూడా అనుమతించడంతో క్యూలైన్లు భక్తులతో నిండిపోయాయి. చలిని కూడా లెక్కచేయకుండా భక్తులు స్వామివారి దర్శనం కోసం వేచి చూస్తున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, గంటల తరబడి వేచి ఉండే వారికి అన్నప్రసాదాలు, పాలు, తాగునీరు వంటి సదుపాయాలను తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.మరోవైపు, తిరుమలలో నేడు ఒక విశిష్ట ఉత్సవం జరగనుంది. సాయంత్రం శ్రీవారి ఆలయంలో వార్షిక 'ప్రణయ కలహ మహో త్సవం' నిర్వహించనున్నారు. స్వామివారు, అమ్మవార్ల మధ్య జరిగే ఈ చమత్కారభరితమైన ఉత్సవా న్ని చూసేందుకు భక్తులు ఆసక్తి చూపుతున్నారు. ఇక నిన్న ఒక్కరోజే 88,662 మంది భక్తులు స్వామిని దర్శించుకోగా, 24,417 మంది తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల కానుకల ద్వారా నిన్న ఒక్కరోజే హుండీ ఆదాయం రూ. 5.05 కోట్లు రావడం విశేషం.

# అమెరికాలో పాలకొల్లుకు చెందిన దంపతులు మృతి



**పాలకొల్లు :** అమెరికాలో ఉన్నత చదువులు చదువుకుంటూ, సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలతో స్థిరపడి ఉజ్వల భవిష్యత్తును వెతుక్కుంటున్న తెలుగు వారిని వరుస ప్రమాదాలు వెంటాడుతున్నాయి. మేరీల్యాండ్‌లో నిఖిత గోడిశాల హత్య ఉదంతం మరువక ముందే, వాషింగ్టన్‌లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం తెలుగు సమాజాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లుకు చెందిన కొటికలపూడి కృష్ణ కిశోర్ (45), ఆయన భార్య ఆశ (40) ఈ ప్రమాదంలో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోవడం పశ్చిమ గోదావరి జిల్లాలో పెను విషాదాన్ని నింపింది.వృత్తిరీత్యా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అయిన కృష్ణ కిశోర్ గత పదేళ్లుగా అమెరికాలో స్థిరపడి తన కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. పది రోజుల క్రితమే తమ స్వగ్రామమైన పాలకొల్లు వచ్చి, బంధుమిత్రులను కలిసి ఎంతో సంతోషంగా గడిపారు. తిరుగు ప్రయాణంలో దుబాయ్‌లో కొత్త ఏడాది వేడుకలను ఘనంగా జరుపుకున్న ఈ దంపతులు, అమెరికా చేరుకున్న కొద్ది రోజులకే కాలగర్భంలో కలిసిపోతారని ఎవరూ ఊహించలేదు. వీరు ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైన సమయంలో వారితో పాటు ఉన్న కుమార్తె, కుమారుడు తీవ్రంగా గాయపడి ప్రస్తుతం ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడుతున్నారు.ఇటీవల కాలంలో అమెరికాలో తెలుగువారిపై జరుగుతున్న దాడులు, వరుస ప్రమాదాలు ప్రవాస భారతీయులలో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. గత వారమే తెలంగాణకు చెందిన మేఘనారాణి, కడియాల భావన అనే ఇద్దరు యువతులు అలబామా హిల్స్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, ఇప్పుడు పాలకొల్లు దంపతుల మరణవార్త ఆ గాయాన్ని మరింత పెద్దది చేసింది. పది రోజుల క్రితం తమ కళ్లెదుట తిరిగిన కృష్ణ కిశోర్ దంపతులు ఇక లేరనే వార్తను పాలకొల్లు వాసులు జీర్ణించుకోలేకపోతున్నారు. విదేశాల్లో భద్రతపై ప్రశ్నలు తలెత్తుతున్న తరుణంలో, ఈ వరుస విషాదాలు తెలుగు లోగిళ్లలో తీవ్ర వేదనను మిగిల్చాయి.

# కోనసీమ జిల్లాలో గ్యాస్ లీక్‌పై సీఎం ఆరా

**అమరావతి, జనవరి 5:** అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గంలోని మలికిపురం మండలం ఇరుసుమండలో ఓఎన్జీసీ డ్రిల్ సైట్ నుంచి గ్యాస్ లీకేజీపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరా తీశారు. ఈ విషయంపై మంత్రులు అచ్చెన్నాయుడు, వాసంశెట్టి సుభాష్, అధికారులతో ముఖ్యమంత్రి మాట్లాడారు. తాము ఇప్పటికే లీకేజీ ఘటనపై స్థానిక అధికారులతో మాట్లాడామని.. సహాయ చర్యలను ముమ్మరం చేయాలని సూచించినట్లు సీఎంకు మంత్రులు వివరించారు. గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చూడాలని... సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.మంటలను వెంటనే అదుపులోకి వచ్చేలా చూడాలన్నారు. జిల్లా అధికారులు, ఓఎన్జీసీ ప్రతినిధులతో నిరంతరం సమన్వయం చేసుకోవాలని మంత్రులకు, అధికారులకు సీఎం సూచించారు. పరిస్థితిపై తనకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు.గ్యాస్ లీక్.. భారీ మంటలుకాగా..



మంటల ధాటికి వందల కొబ్బరి చెట్లు తగలబడుతున్నాయి. అధికారుల సమాచారంతో ఘటన స్థలానికి చేరుకున్నారు ాచీ+ూ సిబ్బంది. ఓ ప్రైవేట్ సంస్థ గ్యాస్ నిక్షేపాల కోసం 10 రోజుల క్రితం పనులు ప్రారంభించినట్టు అధికారులు చెబుతున్నారు.గ్యాస్ ప్రమాద ంపై ఆరా తీశారు సీఎం చంద్రబాబు. సహాయక చర్యలు ముమ్మరం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వెంటనే సమీపంలో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. మరో వైపు గ్యాస్ లీక్ అవుతున్న నేపథ్యంలో చుట్టుపక్కల గ్రామాల్లో జాగ్రత్తలు చెబుతూ అనౌన్స్‌మెంట్స్ చేస్తున్నారు.అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇరుసుమండ గ్రామంలో ఓఎన్జీసీ గ్యాస్ లీకేజ్ అవడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. విషయం తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ డా.ఆర్. మహేష్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. పరిస్థితిపై అధికారులతో కలిసి సమీక్ష జరిపారు. భద్రతా చర్యలపై అధికారులకు ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశారు. అలాగే సహాయక చర్యలు వేగవంతం చేయాలని అధికారులను కలెక్టర్ మహేష్ కుమార్ ఆదేశించారు.

# అంబేద్కర్ కోనసీమ జిల్లాలో గ్యాస్ లీక్ ఎగసిపడుతున్న మంటలు

**అంబేద్కర్ కోనసీమ జిల్లా:** మలికిపురం మండలం ఇరుస ్మండలో ఓఎన్జీసీ పైపుఅబశ్రీశ్రీలైన్ నుంచి గ్యాస్ లీకై భారీగా మంటలు ఎగసిపడుతున్నాయి. గ్యాస్ గాలిలోకి ఎగజిమ్మడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అది చూసి గ్రామస్థులు ప్రాణ భయంతో పరుగులు తీశారు. అధికారులకు సమాచారం ఇవ్వడంతో మండల తహశీల్దార్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గ్యాస్ లీక్ అవుతున్న ప్రదేశాన్ని పరిశీలించి వెంటనే ఓఎన్జీసీ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఓఎన్జీసీ టెక్నికల్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలు ఆర్పే పని మొదలు పెట్టారు. మలికిపురం మండలంలో గ్యాస్ లీకేజ్ విషయంపై మంత్రి సుభాష్ ఆరా తీశారు. జిల్లా కలెక్టర్, కంపెనీ ప్రతినిధులతో మాట్లాడారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వెంటనే మంటలను అదుపు చేయాలని ఆదేశించారు. గత ఏడాది



ఆగస్టులోనూ ఇదే గ్రామంలో ఓఎన్జీసీ గ్యాస్ పైప్ లీక్ అయ్యింది. ఇక్కడ తరుచూ గ్యాస్ లీక్ అవుతున్న సంఘటనలు జరుగుతుండడంతో గ్రామస్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటికైనా దీని వల్ల తీవ్ర ప్రమాదం జరగొచ్చని, తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. లీకేజీలు కాకుండా చర్యలు తీసుకోవాలని.. లేదంటే గ్రామ ప్రజల ప్రాణాలకు ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ గ్యాస్ లీక్ ఘటనపై మంత్రి అచ్చెన్నాయుడు స్పందించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామస్థులను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జిల్లా కలెక్టర్‌కి ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ఓఎన్‌జీసీ సిబ్బంది ఫైర్ ఇంజన్లతో మంటలు కంట్రోల్ చేస్తున్నారు.

# ఊహించని విధంగా ధాన్యం కొనుగోళ్లు ఇది ఓ చరిత్ర

**శ్రీకాకుళం, జనవరి 5:** ఎవరూ ఊహించని విధంగా ఈరోజు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో భారీ ఎత్తున ధాన్యం కొనుగోలు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతోందని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అన్నది ఓ చరిత్ర అని చెప్పుకొచ్చారు. రాష్ట్ర చరిత్రలో ఇలాంటిది ఏనాడూ జరగలేదని తెలిపారు. ఈరోజు వరకు రాష్ట్ర వ్యాప్తంగా 38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు. ఈ ఖరీఫ్‌లో 9 వేల 300 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో 24 గంటల్లోపే జమచేశామని చెప్పారు. ఇది ఎవరు ఊహించని విధంగా చేశామని మంత్రి అన్నారు. క్షేత్రస్థాయిలో రైతులకు ఒక భద్రత ఒక నమ్మకాన్ని కూటమి ప్రభుత్వం కలిగించిందన్నారు. రైతులు ధైర్యంగా ప్రభుత్వానికి ధాన్యాన్ని అమ్ముకోగలం అనే నమ్మకాన్ని కూటమి ప్రభుత్వంలో కల్పించామని తెలిపారు. రైస్ మిల్లర్స్ ఎవరైనా పొరపాట్లు చేస్తే ఖచ్చితంగా వారి పైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఎప్పుడైనా ఆరు నెలలలోపు



రైతాంగానికి డబ్బులు వేశారా అని ప్రశ్నించారు. ధాన్యం కొనుగోలు చేసి బకాయిలు వదిలేసి వెళ్ళిపోయేవారని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి చేసిన బకాయిలు 16 వందల 74 కోట్ల రూపాయలను కూటమి ప్రభుత్వం వచ్చాక రైతాంగానికి బకాయి ్లు తీర్చిందని తెలిపారు.క్షేత్రస్థాయిలో వైసీపీ ప్రభుత్వం దళారీ వ్యవస్థను పెట్టి రైతులను అనేక ఇబ్బందులు పెట్టిందని ఈరోజుకీ రైతులు చెబుతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి జగన్మోహన్ రెడ్డి నేర్చుకో వాలని హితవుపలి కారు. గత వైసీపీ ప్రభుత్వ ంలో రైతాంగం సంక్రాంతి, ఉగాది కూడా జరుపుకోలేని పరిస్థితి ఏర్పడిందని మండి పడ్డారు. కూట మి ప్రభుత్వం వచ్చాక అన్ని పండగలను రాష్ట్రంలో రైతులు సంతోషంగా జరుపుకుంటున్నారన్నా రు. గతంలో 6 నెలలు, 9 నెలల వరకు రైతులకు పేమెంట్లు చేసేవారు కాదని.. రైతుల ప్రభుత్వం మాదని అబద్ధాలు చెప్పుకుంటూ పరిపాలించారని వ్యాఖ్యలు చేశారు. పరిపాలన చేతకాక వ్యవస్థను దుర్మార్గంగా వారి స్వలాభం కోసం ఉపయోగించుకున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

# రాయలసీమకు ద్రోహం చేసిందే జగన్ అచ్చెన్నాయుడు ఫైర్

**అమరావతి, జనవరి 5:** వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, బీసీ జనార్దన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏపీ సచివాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు మంత్రి అచ్చెన్నాయుడు . రాయలసీమకు ద్రోహం చేసిందే జగన్ అని ధ్వజమెత్తారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై వైసీపీ నేతల విమర్శలకు ధీటుగా ఏపీ మంత్రులు సమాధానం ఇచ్చారు. వైసీపీ, సాక్షి మీడియా చేస్తోన్న తప్పుడు ప్రచారంపై దుయ్యబట్టారు. జగన్ హయాంలోనే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఆగిపోయిందని స్పష్టం చేశారు అచ్చెన్నాయు డు.2020 లోనే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఆగిపోయి ందని తేల్చిచెప్పా రు. వైసీపీ హయాంలోనే ఎవరో ఎన్జీటీకి వెళ్తే స్టే ఇచ్చిందని ప్రశ్నించారు. ఈరోజు తాము ఆపామంటూ వైసీపీ నేతలు సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఇప్పుడు ఎవరి స్వార్థం కోసం వారు మాట్లాడుకుంటున్నారని విమర్శలు చేశారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై వాస్తవాలను



ఎవరూ ఆపలేరని స్పష్టం చేశారు. ఏపీలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆగినట్లుగా ఒక్క ఆధారమైన చూపించాలని సవాల్ విసిరారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో తమకు ఉన్న రిలేషన్ వేరని, ఏపీ ప్రయోజనాలు వేరని క్లారిటీ ఇచ్చారు. రిలేషన్ కోసం ఏపీ ప్రయోజనాలను తాము ఎప్పుడూ పణంగా పెట్టమని స్పష్టం చేశారు అచ్చెన్నాయుడు. రాయలసీమ అభివృద్ధికి కృషి: మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిరాయలసీమ ద్రోహి ఎవరనే విషయం ప్రజలంతా తెలుసుకున్నారని ఏపీ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి విమర్శించారు. జగన్ రాయలసీమకు చేసిన ద్రోహం గురించి ప్రజలు తెలుసుకునే కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారని వ్యాఖ్యానించారు. జగన్ రాయలసీమ వాసులకు తీరని అన్యాయం చేశారని మండిపడ్డారు. జగన్ రాయలసీమకు అన్యాయం చేయడంతోనే కూటమికి అక్కడ ఎక్కువగా సీట్లు వచ్చాయని తెలిపారు. రాయలసీమ ప్రాంత అభివృద్ధికి కూటమి ఎప్పుడూకట్టుబడి ఉందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.

# పాస్ పుస్తకాలపై జగన్ ఫొటో వేశారు హోంమంత్రి ఫైర్

**అనకాపల్లి జిల్లా, జనవరి 5:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారని ధ్వజమెత్తారు. గతంలో రైతులు రెవెన్యూ సమస్యలతో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగేవారని ప్రస్తావించారు. తమ ప్రభుత్వంలో ప్రజల సమస్యలు తీర్చడానికి రెవెన్యూ శాఖ కృషి చేస్తోందని తెలిపారు. 100 మంది ప్రజలు అర్జీలు ఇస్తే, అందులో 80మందివి భూ సమస్యలే ఉన్నాయని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వంలో పాస్ పుస్తకాలపై జగన్ మోహన్ రెడ్డి ఫొటో వేసుకున్నారని దుయ్యబట్టారు హోంమంత్రి అనిత.సోమవారం నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రులు అనగాని సత్య ప్రసాద్, కొల్లు రవీంద్ర, హోం మంత్రి అనిత, అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ హాజరయ్యారు. అలాగే ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లా ్డారు హోంమంత్రి అనిత. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబు



ప్రజలకు రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలు ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఇచ్చిన మాట ఇచ్చినట్లు గా రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలు ఇస్తున్నామని స్పష్టం చేశారు. ఈ పాస్ పుస్తకంపై క్యూఆర్ కోడ్ ఉంటుందని తెలిపా రు. ఈ క్యూఆర్ కోడ్ ద్వారా ఎలాంటి మోసాలు చేయడానికి అవకాశం ఉండదని స్పష్టం చేశారు. పారిశ్రామికంగా పాయకరావుపేట నియోజకవర్గం అభివృద్ధి చెందుతోందని వెల్లడించారు హోంమంత్రి అనిత.స్టీల్ ప్లాంట్, బల్క్ డ్రగ్, బొమ్మల పరిశ్రమ లాంటి ఎన్నో పరిశ్రమలు వస్తున్నాయని వివరించారు. ఈ సంవత్సరాన్ని రెవెన్యూ ప్రక్షాళన సంవత్సరంగా చూడాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. అడ్డరోడ్డు జంక్షన్ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పాయకరావుపేట నియోజకవర్గంలో పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు సీఎస్ఆర్ నిధులతో 2,600 సైకిళ్లు ఇస్తున్నామని తెలిపారు. పిల్లలు ఎవరు పదోతరగతితో చదువులు ఆపకూడదని అన్నారు. ఉన్నతంగా చదువుకొని మహోన్నత స్థాయికి వెళ్లాలని సూచించారు. విద్యార్థులు, గంజాయి డ్రగ్స్ జోలికి పోకుండా మంచిగా చదువుకొని పాయకరావుపేట నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని హోంమంత్రి అనిత దిశానిర్దేశం చేశారు.

# అమెరికా దాడితో 40మంది పౌరుల మృతి

## విద్యుత్ వ్యవస్థ తో పలుచోట్ల అంధకారం -వెనెజువెలా అధికార వర్గాలు వెల్లడి



వాషింగ్టన్ :
వెనెజువెలాపై అమెరికా సైన్యం చేసిన దాడిలో కనీసం 40 మంది ప్రాణాలు కోల్పోయినట్లుగా వెనెజువెలాకు చెందిన ఓ సీనియర్ అధికారి వెల్లడించారు. మృతుల్లో సైనికులతో పాటు సాధారణ పౌరులు కూడా ఉన్నారని చెప్పారు. వెనెజువెలాపై భారీ దాడి అనంతరం అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన సతీమణి సిలియా ఫ్లోరెస్‌ను అదుపులోకి తీసుకున్నట్లుగా పేర్కొన్నారు. కాగా, వెనెజువెలాపై చేసిన దాడిలో తమవైపు ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. కేవలం కొద్దిమంది మాత్రమే గాయపడ్డారని తెలిపారు. ఇది అత్యంత సంక్లిష్టమైన ఆపరేషన్ అని పేర్కొన్నారు. మనవైపు ప్రాణనష్టం లేకుండా ఇంత పెద్ద ఆపరేషన్ పూర్తి కావడం ఆశ్చర్యకరమని వ్యాఖ్యానించారు. ఈ దాడిలో అనేక విమానాలు, హెలికాప్టర్లు, ఫైటర్ జెట్లు పాల్గొన్నాయని వెల్లడించారు. సాధారణంగా చొరబడలేని ప్రాంతాల్లోకి ప్రవేశించి, ఈ క్లిష్టమైన ఆపరేషన్ నిర్వహించామని చెప్పారు. వెనెజువెలా ప్రజలకు స్వేచ్ఛ కల్పించడమే అమెరికా లక్ష్యమని ట్రంప్ స్పష్టం చేశారు.వెనెజువెలా దేశంపై దాడి చేసి అధ్యక్షుడు నికొలస్ మదురో, అతని భార్య సిలియా ఎ÷-లోరస్‌ను అగ్రరాజ్యం అమెరికా బందీగా పట్టుకుని న్యూయార్క్ నగరానికి తీసుకుపోయిన క్రమంలో ఆ దేశ రాజధాని కారకాస్, పొరుగున ఉన్న నగరాల్లో తీవ్ర భయం, ఆందోళన పరిస్థితులు నెలకొన్నాయి. ఆహారం కోసం పెద్దయెత్తున ప్రజలు బారులు తీరారు. పలు చోట్ల అంధకారం అలముకుంది. ప్రజా రవాణా వ్యవస్థ స్తంభించింది. ఏ క్షణంలో ఏం జరుగుతుందో అన్న భయంతో చాలామంది ఇండ్లకే పరిమితమై పోయారు. చాలా సూపర్‌మార్కెట్లు మూతపడ్డాయి. తెరిచి ఉంచిన చిన్నచిన్న దుకాణాల వద్ద 500-600 మంది బారులు తీరారు. ముఖ్యంగా ముందు జాగ్రత్తగా బ్రెడ్ దుకాణాల వద్ద జనం పెద్దయెత్తున చేరుకున్నారు. అలాగే మందుల షాపుల వద్ద కూడా ప్రజలు ఎక్కువగా కన్పించారు. ఔషధాలతో పాటు అక్కడ అమ్మే కేన్‌డ్ ఫుడ్‌ను వారు కొనుగోలు చేయడం కన్పించింది. ప్రజలు తమ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల చార్జింగ్ కోసం ఎగబడ్డారు. కాగా, అక్కడ స్వల్ప సంఖ్యలో ఉన్న భారతీయ కమ్యూనిటీ కోసం భారత ఎంబసీ ఒక వాట్సాప్ గ్రూప్‌ను సృష్టించింది. దాని ద్వారా భారతీయులకు ఎప్పటికప్పుడు సూచనలు, ఆదేశాలు అందజేస్తున్నది. మెరికా దాడుల్లో పవర్ గ్రిడ్స్ దెబ్బ తినడంతో పలు ప్రాంతాల్లో విద్యుత్తు లేక అంధకారం అలముకుంది. కమ్యూనికేషన్ వ్యవస్థకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అమెరికా దళాలు కారకాస్ ఎయిర్‌పోర్టుపై కూడా దాడి చేయడంతో రాజధాని నుంచి 100 కి.మీ వరకు ఎలాంటి వైమానిక ప్రయాణ సౌకర్యం లేకుండా పోయిందని భారత సంతతికి చెందిన సునీల్ మల్హోత్రా అనే స్థానికుడు తెలిపారు. ప్రజలు ఆహారం కోసం అల్లాడుతున్నారని, షాపుల వద్ద పెద్దపెద్ద క్యూలు ఏర్పడ్డాయని, పౌరుల్లో భయం, అనిశ్చితి, ఆందోళన నెలకొందని చెప్పారు. ఫ్యూర్టే ట్యూయనా వద్ద అధిక నష్టం వాటిల్లిందన్నారు.
కాగా, విద్యుత్తు స్తంభాల నుంచి అక్రమంగా వైర్లను లాగి కొందరు ఫోన్లకు చార్జింగ్ చేసే వ్యాపారం ప్రారంభించారు. ప్రస్తుత పరిస్థితులపై స్థానిక సంస్థలు కానీ, ప్రభుత్వం కానీ ప్రజలకు ఎలాంటి ప్రకటనలు, సూచనలు చేయలేదు. అధికారులు కూడా పూర్తి అనిశ్చితి పరిస్థితుల్లో ఉన్నారు. అయితే అక్కడక్కడ పోలీసులు పరిస్థితులను నియంత్రించడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో పౌరులు బయటకు రావడానికే భయపడుతున్నారని మల్హోత్రా తెలిపారు.

# అమెరికా మేరీల్యాండ్‌లో తెలుగు యువతి దారుణ హత్య

### మాజీ ప్రియుడు నివాసంలోనే నిఖితా రావు గొడిశాల మృతదేహం

### దర్యాప్తు చేపట్టిన పోలీసులు..

### భారత్ ఎంబసీకి సమాచారం





న్యూఢిల్లీ :
అమెరికాలోని మేరీల్యాండ్‌లో తెలుగు యువతి దారుణ హత్యకు గురైంది. హోవర్డ్ కౌంటీలోని ఎలికాట్ సిటీకి చెందిన తన మాజీ ప్రియుడు అర్జున్ శర్మ నివాసంలోనే నిఖితా రావు గొడిశాల (27) అనుమానాస్పదంగా మృతిచెంది కనిపించింది. కత్తిపోట్లతో అతని అపార్ట్‌మెంట్‌లో విగతజీవిగా పడి ఉండగా పోలీసులు కనుగొన్నారు. అయితే అంతకుముందే అమె మాజీ బాయ్‌ఫ్రెండ్ దేశం విడిచి పారిపోయాడు. దానికంటే ముందు నిఖిత కనిపించడం లేదని అతనే పోలీసులకు ఫిర్యాదు చేయడం గమనార్హం.నిఖిత కనిపించడం లేదని జనవరి 2వ తేదీన అర్జున్ శర్మ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. చివరిసారిగా తనను తన అపార్ట్‌మెంట్‌లో డిసెంబర్ 31వ తేదీన సాయంత్రం చూశాడనని వెల్లడించారు. ఈ మేరకు సెర్చ్ వారెంట్ జారీ చేసిన అధికారులు.. అర్జున్ ఉండే అపార్ట్‌మెంట్‌లో జనవరి 3వ తేదీన సోదాలు నిర్వహించారు. అప్పుడే కత్తిపోట్లతో నిఖిత మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. డిసెంబర్ 31వ తేదీ సాయంత్రం 7 గంటల తర్వాత నిఖితను అర్జున్ చంపేసి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ క్రమంలో అర్జున్ కోసం ఆరా తీయగా.. జనవరి 2వ తేదీ సాయంత్రమే భారత్‌కు వెళ్లిపోయినట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో అతడే నిఖితను హత్య చేసి దేశం విడిచి పారిపోయినట్లు పోలీసులు భావిస్తున్నారు.
అర్జున్ శర్మపై ఫస్ట్ డిగ్రీ, సెకండ్ డిగ్రీ మర్డ్ కేసుల కింద అరెస్టు వారెంట్ జారీ చేసినట్లు హోవర్డ్ కౌంటీ పోలీసులు తెలిపారు. ఇండియాకు పారిపోయిన అర్జున్‌ను గుర్తించేందుకు ఫెడరల్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల సాయం తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. నిఖిత హత్యకు గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉందని.. దర్యాప్తు కొనసాగుతున్నట్లు చెబుతున్నారు. ఈ ఘటనపై భారత దౌత్య కార్యాలయం స్పందించింది. నిఖిత కుటుంబసభ్యులతో సంప్రదింపులు కొనసాగిస్తున్నామని.. అవసరమైన అన్ని దౌత్య
సహాయాలను అందిస్తామని వెల్లడించింది. స్థానిక అధికారులతో కూడా నిరంతరం ఫాలో అప్‌లో ఉన్నట్లు తెలిపింది. కాగా, నిఖిత కుటుంబ మూలాలు సికింద్రాబాద్‌లో ఉన్నట్లుగా ఆమె సోషల్‌మీడియా ఖాతాల ఆధారంగా తెలుస్తోంది. కానీ ఆమె భారత్‌లో ఏప్రాంతానికి చెందిన యువతి అన్నది మాత్రం కచ్చితంగా అధికారులు ప్రకటించలేదు.

# ఏపీ వర్సిటీల ర్యాంకులపై గవర్నర్ నజీర్ అసంతృప్తి...

### పనితీరు మెరుగుపర్చాలని వీసీలకు సూచన

### ఎన్‌ఐఆర్‌ఎఫ్ ర్యాంకింగ్స్‌లో ఏపీ వర్సిటీల పనితీరు మెరుగుపడాలన్న గవర్నర్

### టాప్ 100లో కేవలం రెండు విశ్వవిద్యాలయాలు మాత్రమే ఉండటంపై ఆందోళన

### విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలు రేత్తించేలా బోధన ఉండాలని సూచన

### రాష్ట్రంలో అక్షరాస్యత తక్కువగా ఉండటంపై దృష్టి సారించాలని పిలుపు




జాతీయ స్థాయిలో విశ్వవిద్యాలయాల పనితీరును తెలిపే ఎన్‌ఐఆర్‌ఎఫ్ (ఎన్‌ఐఆర్‌ఎఫ్) ర్యాంకింగ్స్‌లో ఆంధ్రప్రదేశ్ వెనుకబడి ఉందని, ఈ పరిస్థితిని మెరుగుపరిచేందుకు వైస్ ఛాన్సలర్లు కృషి చేయాలని రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ పిలుపునిచ్చారు. 2025 ర్యాంకింగ్స్ ప్రకారం రాష్ట్రంలోని 25 ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో కేవలం ఆంధ్ర విశ్వవిద్యాలయం మాత్రమే టాప్-50లో, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం టాప్-100లో స్థానం సంపాదించాయని, ఇది ఆందోళన కలిగించే విషయమన్నారు. విజయవాడలోని నోవాటెల్ హోటల్‌లో పబ్లిక్ యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్ల సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి ప్రసంగించారు. ఈ సందర్భంగా గవర్నర్ నజీర్ మాట్లాడుతూ.. cమన విశ్వవిద్యాలయాలు విద్యా పరిపక్వతలో వివిధ దశల్లో ఉన్నాయి. ఈ ర్యాంకులు మన పనితీరును సమీక్షించుకుని, టాప్-100లో చోటు దక్కించుకోవడానికి ప్రయత్నించాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తున్నాయిc అని అన్నారు. విద్యార్థులలో విమర్శనాత్మక ఆలోచన, నైతిక విలువలను పెంపొందించే వాతావరణాన్ని సృష్టించాలని, నాణ్యతను బయటి అవసరంగా కాకుండా సంస్థ అంతర్గత సంస్కృతిగా మార్చుకోవాలని సూచించారు.
స్వామి వివేకానంద చెప్పినట్లుగా విద్య అంటే మెదడులో సమాచారం నింపడం కాదని, మనసును సరైన మార్గంలో తీర్చిదిద్దడమని గుర్తుచేశారు. పాఠాలను కంఠస్థం చేయించే పద్ధతికి స్వస్తి పలికి, విద్యార్థులు సృజనాత్మకంగా ఆలోచించేలా బోధన ఉండాలని స్పష్టం చేశారు.రాష్ట్రంలో ఉన్నత విద్య స్థూల ప్రవేశాల నిష్పత్తి (జీఈఆర్) 36.5గా ఉండి, జాతీయ సగటు (28.4) కన్నా మెరుగ్గా ఉండటం ప్రశంసనీయమని గవర్నర్ అన్నారు. అయితే, జాతీయ గణాంకాల నివేదిక ప్రకారం రాష్ట్ర అక్షరాస్యత శాతం జాతీయ సగటు కంటే తక్కువగా ఉందని, ముఖ్యంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో అక్షరాస్యతను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు, తొలి తరం అభ్యర్థుల అవసరాలపై విశ్వవిద్యాలయాలు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.cడాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చెప్పినట్లుగా, విద్య అంతిమ లక్ష్యం నైపుణ్యం, నిపుణత కలిగిన మంచి మనుషులను తయారు చేయడమే. విశ్వవిద్యాలయాలు కేవలం బోధనా కేంద్రాలుగా కాకుండా, విజ్ఞానాన్ని సృష్టించే ఇంజిన్లుగా మారాలి. పరిశోధనలను ప్రోత్సహించడం ద్వారానే ఇది సాధ్యమవుతుందిc అని గవర్నర్ పేర్కొన్నారు. పారదర్శకమైన నిర్ణయాలు, జవాబుదారీతనంతో విశ్వవిద్యాలయాల విశ్వసనీయతను కాపాడాలని వీసీలకు దిశానిర్దేశం చేశారు. cఆదర్శ ఉపాధ్యాయులు తమ విద్యార్థులకు వంతెనలుగా నిలిచి, భవిష్యత్తులో వారు సొంతంగా వంతెనలు నిర్మించుకునేలా ప్రోత్సహిస్తారుc అన్న నికోస్ కజాంత్జాకిస్ మాటలను గవర్నర్ ఈ సందర్భంగా ఉటంకించారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు మానవ వనరుల బలోపేతంపై ఆధారపడి ఉందని, ఈ లక్ష్య సాధనలో విశ్వవిద్యాలయాలు కీలక పాత్ర పోషించాలని ఆయన ఆకాంక్షించారు.

# బంగ్లా ఘటనలతో క్రికెట్‌కు ముడిపెట్టవద్దు

### అలా అయినే హసీనాను వెనక్కి పంపండి

### ఎంఐఎం అధినేత ఓవైసీ డిమాండ్



హైదరాబాద్, **జనవరి 5**
బంగ్లాదేశ్‌లో హిందువులపై మారణకాండలు జరుగుతున్న నేపథ్యంలో బీసీసీఐ ఓ కీలక నిర్ణయం తీసుకుంది. కోల్‌కతా నైట్ రైడర్స్ టీమ్ నుంచి ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను రిలీవ్ చేయాలని దాని సహ యజమాని బాలీవుడ్ స్టార్ షారుఖ్ ఖాన్‌కు ఆదేశాలు జారీ చేసింది. బీసీసీఐ తీసుకున్న ఈ నిర్ణయాన్ని కొంతమంది రాజకీయ నాయకులు తప్పుబడుతున్నారు. కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ రాజకీయాలను, క్రీడలను కలపొద్దని హితవు పలికారు. ఇప్పుడు ఎమ్ఐఎమ్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ.. రెహ్మాన్‌కు మద్దతుగా నిలిచారు.
అసదుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ.. 'పహల్గామ్ దాడి తర్వాత మనం పాకిస్థాన్‌తో ఏషియా కప్ క్రికెట్ ఆడాము. మీరు బంగ్లాదేశ్ పేసర్‌ను వెనక్కు పంపించేశారు. ఓ బంగ్లాదేశీ మహిళ ఇండియాలో నివసిస్తోంది. ఆమెను కూడా వెనక్కు పంపండి. ఎందుకు ఆమెను ఇండియాలోనే నిలిపి వేశారు? బంగ్లాదేశ్‌లో స్థిరత్వం ఇండియాకు ముఖ్యం. చైనా, పాకిస్థాన్ బంగ్లాదేశ్‌లో యాక్టీవ్‌గా ఉన్నాయి. మనం దాని గురించి కూడా బాగా ఆలోచించాలి' అని అన్నారు. కాగా, బంగ్లాదేశ్‌లో 2024 జులై, ఆగస్టు నెలల్లో జరిగిన మారణహోమానికి కారణం అప్పటి ప్రధాని షేక్ హసీనానేనంటూ ఆమెను ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్-1 దోషిగా తేల్చింది. హసీనాకు మరణ శిక్ష విధించింది. హసీనాకు మరణ శిక్ష వేయడాన్ని ఆమె కుటుంబసభ్యులు తీవ్రంగా తప్పుబట్టారు. రాజకీయ కుట్రలో భాగంగానే ఇంతకు తెగించారని మండిపడ్డారు. తన తల్లి ఇండియాలో క్షేమంగా ఉంటుందని ఆమె కుమారుడు సజీబ్ వాజెద్ జోయ్ స్పష్టం చేశాడు.

# గ్యాస్ లీక్ ఘటనపై చంద్రబాబు ఆరా

### తక్షణ చర్యలకు అధికారులకు ఆదేశం



అమరావతి, **జనవరి 5 :**
అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం మలికిపురం మండలం ఇరుసుమండలో ఓఎన్జీసీ డ్రిల్ సైట్ నుంచి గ్యాస్ లీకేజీపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరా తీశారు. ఈ విషయంపై మంత్రులు అచ్చెన్నాయుడు, వాసంశెట్టి సుభాష్, అధికారులతో ముఖ్యమంత్రి మాట్లాడారు. తాము ఇప్పటికే లీకేజీ ఘటనపై స్థానిక అధికారులతో మాట్లాడామని.. సహాయ చర్యలను ముమ్మరం చేయాలని సూచించినట్లు సీఎంకు మంత్రులు వివరించారు. గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చూడాలని... సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. మంటలను వెంటనే అదుపులోకి తెచ్చేలా చూడాలన్నారు. జిల్లా అధికారులు, ఓఎన్జీసీ ప్రతినిధులతో నిరంతరం సమన్వయం చేసుకోవాలని మంత్రులకు, అధికారులకు సీఎం సూచించారు. పరిస్థితిపై తనకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. కాగా.. అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇరుసుమండలో ఓఎన్జీసీ గ్యాస్ లీకేజ్ అవడంతో పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. విషయం తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ డా.ఆర్.మహేశ్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. పరిస్థితిపై అధికారులతో కలిసి సమీక్ష జరిపారు. భద్రతా చర్యలపై అధికారులకు ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశారు. అలాగే సహాయక చర్యలు వేగవంతం చేయాలని అధికారులను కలెక్టర్ మహేశ్ కుమార్ ఆదేశించారు.

# గవర్నర్ నజీర్‌కు లోకేశ్ జన్మదిన శుభాకాంక్షలు



అమరావతి**జనవరి 5 :** ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంచి ఆరోగ్యం ఆరోగ్యంతో మరింత కాలం జీవించాలన్నారు. దేశానికి మరిన్నీ ఏళ్ల పాటు సేవా చేయాలన్నారు. గవర్నర్ జస్టిస్ నజీర్ మరింత కాలం ప్రజా సేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. రాజ్యాంగంపై లోతైన అవగాహన, జ్యూడిషియరీలో విశేష అనుభవం ఆయనకు ఉందన్నారు. గవర్నర్ గారి స్థిరమైన నాయకత్వంలో రాష్ట్రంలో సాధికారతతోపాటు ప్రజాస్వామిక సంస్థలు బలోపేతం అవుతాయని మంత్రి నారా లోకేశ్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్ ఖాతా వేదికగా గవర్నర్‌కు లోకేశ్ జన్మదినం శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజలకు ఆర్థిక భరోసా ఇస్తున్నాం

### సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందచేసిన మంత్రి కందుల



భీమవరం, **జనవరి 5 :** ప్రజారోగ్యానికి ఆర్థిక భరోసానిచ్చి, ఆరోగ్యకరమైన సమాజమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. ఆరోగ్యకోసం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తున్నామని అన్నారు. సోమవారం నిడదవోలు క్యాంపు కార్యాలయంలో అనారోగ్యం బారిన పడిన 61 మంది బాధితులకు రూ.44,80,458 విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు, ఎల్ వోసీ పత్రాలు పంపిణీ చేశారు. దీనిలో భాగంగా 57 మందికి రూ.31,80,458 విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు, రూ.3 లక్షల చొప్పున ముగ్గురికి రూ.9 లక్షల ఆర్థిక సాయం, అదే విధంగా రూ. 4 లక్షల విలువైన ఎల్‌వోసీ పత్రాలను అందించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేశ్ మాట్లాడుతూ.. సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరమన్నారు. ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. నిడదవోలు నియోజకవర్గంలో ఇంతవరకు సీఎం సహాయ నిధి కింద 556 మందికి రూ.4 ,09,17,825 లబ్ది చేకూర్చామని వెల్లడించారు. పేదరికం, అనారోగ్యం ఉంటే మనిషి బలహీనపడతాడని, ఇలాంటి సందర్భంలో వారికి కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం అందించిన డబ్బును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆర్థికంగా ఇబ్బందులుండి వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉన్నవారికి ప్రభుత్వం తోడుంటుందని భరోసా నిచ్చారు.

TGTEL/25/A3750 ... నిజమే ... https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

# రూ. 300 కోట్ల భారీ డీల్‌ను వదిలేసిన విరాట్ కోహ్లీ



భారత క్రికెట్ దిగ్గజం విరాట్ కోహ్లీ బ్రాండ్ విలువ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఆయన దేనిని తాకినా అది బంగారమే అవుతుంది. అయితే, తాజాగా కోహ్లీ తన కెరీర్‌లో అత్యంత కీలకమైన ఆర్థిక నిర్ణయాన్ని తీసుకున్నారు. గత ఎనిమిదేళ్లుగా ప్యూమా ఇండియాకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్న కోహ్లీ, ఆ బంధానికి స్వస్తి పలికారు.రూ. 300 కోట్ల ఆఫర్ తిరస్కరణ.ప్యూమా సంస్థ కోహ్లీతో తన ఒప్పందాన్ని పునరుద్ధరించుకోవడానికి దాదాపు రూ. 300 కోట్లు ఆఫర్ చేసినట్లు సమాచారం. అయితే, ఈ భారీ మొత్తాన్ని కోహ్లీ సున్నితంగా తిరస్కరిం చారు. విదేశీ బ్రాండ్‌ల కంటే స్వదేశీ బ్రాండ్‌లను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నా రు.ప్యూమా నుంచి తప్పుకున్న వెంటనే, కోహ్లీ భారతీయ స్పోర్ట్స్‌వేర్ స్టార్టప్ అయిన 'అజిలిటాస్ స్పోర్ట్స్‌'లో పెట్టుబడిదారుగా చేరారు. ఈ సంస్థ విలువ ప్రస్తుతం సుమారు రూ. 2,058 కోట్లు. ప్యూమా ఇండియా మాజీ ఎండీ అభిషేక్ గంగూలీ ప్రారంభించిన ఈ సంస్థ, క్రీడా సామగ్రి, పాదరక్షల తయారీలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుంది.కోహ్లీ ఈ నిర్ణయం ఎందుకు తీసుకున్నారు..?స్వదేశీ బ్రాండ్‌కు మద్దతు: 'మేక్ ఇన్ ఇండియా' స్ఫూర్తితో భారతీయ ఉత్పత్తులకు ప్రపంచ స్థాయి గుర్తింపు తేవడం.వ్యాపార భాగస్వామ్యం: కేవలం బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండటం కంటే, సంస్థలో వాటాను కలిగి ఉండటం వల్ల దీర్ఘకాలిక ప్రయోజనాలు ఉంటాయని కోహ్లీ భావిస్తున్నారు.క్రీడా రంగంపై పట్టు: అజిలిటాస్ సంస్థ కేవలం షూస్ మాత్రమే కాకుండా, స్పోర్ట్స్ ఎకోసిస్టమ్ మొత్తాన్ని మార్చే ప్రణాళికతో ఉండటం కోహ్లీని ఆకర్షించింది.వ్యాపారవేత్తగా కోహ్లీ సామ్రాజ్యం: విరాట్ కోహ్లీకి ఇప్పటికే 'వన్8' (శీఅవ8), 'రాంగ్ణ' వంటి విజయవంతమైన బ్రాండ్‌లు ఉన్నాయి. ఇప్పుడు అజిలిటాస్‌లో చేరడం ద్వారా ఆయన తన వ్యాపార సామ్రాజ్యాన్ని మరింత విస్తరించారు. ఒకప్పుడు బ్రాండ్ల కోసం ఆడే ఆటగాడి స్థాయి నుంచి, బ్రాండ్లను నిర్మించే స్థాయికి కోహ్లీ ఎదిగారు

డబ్బు కంటే దేశీయ వృద్ధి, దీర్ఘకాలిక విజయం ముఖ్యమని కోహ్లీ మరోసారి నిరూపించారు. రూ. 300 కోట్ల డీల్‌ను వదులుకుని భారతీయ కంపెనీలో పెట్టుబడి పెట్టడం ద్వారా ఆయన తన అభిమానులకు, యువ పారిశ్రామికవేత్తలకు గొప్ప సందేశాన్ని ఇచ్చారు.

# మరోసారి తెరపైకి వీవీఎస్ లక్ష్మణ్ పేరు టెస్టుల్లో మార్పు కోరుతున్న గిల్



2025లో భారత టెస్టు జట్టు తీవ్ర నిరాశను ఎదుర్కొంది. దక్షిణాఫ్రికాతో స్వదేశంలో 0-2తో వైట్‌వాష్‌కు గురైంది. అంతకుముందు నవంబర్ 2024లో న్యూజిలాండ్ చేతిలో 0-3తో క్లీన్‌స్వీప్ అయింది. వరుస పరాజయాలతో తీవ్ర ఒత్తిడిలోకి వెళ్లిన టీమిండియా.. ఇప్పుడు 2026లో పుంజుకుని 2027 వరల్డ్ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ చేరడమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ఈ నేపథ్యంలో టెస్టు జట్టులో పలు మార్పులు చోటు చేసుకోనున్నట్లు తెలుస్తోంది. టెస్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కీలక సూచనతో ముందుకు వచ్చాడు. ప్రతి టెస్టు సిరీస్‌కు ముందు తప్పనిసరిగా 15 రోజుల రెడ్‌బాల్ క్యాంప్ నిర్వహించాలని బీసీసీఐని కోరినట్లు సమాచారం.ప్రాక్టీస్ లేమి వల్లే..'టెస్టు సిరీస్‌కు ముందు సరైన సన్నాహాలు జరగడం లేదు. ఈ విషయంలో గిల్‌స్పష్టంగా ఉన్నాడు. ఈ సీజన్‌లో షెడ్యూల్ చాలా గందరగోళంగా ఉండటంతో ఆటగాళ్లకు ప్రాక్టీస్ చేయడానికి సరైన సమయం దొరకలేదు. కనీసం 15 రోజుల రెడ్ బాల్ క్యాంప్ ఉంటేనే ఫలితాలు వస్తాయని గిల్ బోర్డుకు సూచించాడు' అని బీసీసీఐ వర్గాలు తెలిపాయి.షెడ్యూల్ వల్లే.2025లో భారత జట్టు చాలా బిజీ అయింది. ఆసియా కప్ గెలిచిన నాలుగు రోజుల్లోనే వెస్టిండీస్‌తో టెస్టు సిరీస్ ఆడింది. అలాగే ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్ ముగిసిన ఆరు రోజుల్లోనే దక్షిణాఫ్రికాతో టెస్టులు ప్రారంభమయ్యాయి. 2026లోనూ భారత్‌కు వరుసగా వైట్ బాల్ సిరీస్‌లు ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రతి టెస్టు సిరీస్‌కు 15 రోజుల క్యాంప్ నిర్వహించడం పెద్ద సవాలేనని బీసీసీఐ వర్గాలు భావిస్తున్నాయి.లక్ష్మణ్‌కు బాధ్యతలు అప్పగించనున్నారా? ఈ క్యాంపుల నిర్వహణ కోసం బీసీసీఐ కొత్త మార్గం ఆలోచిస్తోంది. టీమిండియా ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ ఎక్కువగా వైట్‌బాల్ జట్లతో బిజీగా ఉండే అవకాశం ఉండటంతో.. నేషనల్ క్రికెట్ అకాడమీ (జశీజు) చీఫ్ వీవీఎస్ లక్ష్మణ్ సేవలను వినియోగించాలనే ఆలోచనలో బోర్డు ఉందని సమాచారం. 'కొన్ని సందర్భాల్లో గంభీర్ వైట్‌బాల్ టీమ్‌తో ఉంటారు. అదే సమయంలో టెస్టు సిరీస్ దగ్గరపడితే.. రెడ్ బాల్ క్యాంప్ నిర్వహణ బాధ్యతలను వీవీఎస్ లక్ష్మణ్‌కు అప్పగించే అవకాశం ఉంది' అని బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి.

# బీసీసీఐ / బీసీబీ క్రికెట్ బోర్డుల మధ్య వైరం

ఢాకా : భారత్, బంగ్లాదేశ్ మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో క్రికెట్ వ్యవహారాలు కొత్త మలుపు తీసుకున్నాయి. గత కొన్ని నెలలుగా అన్ని్శితి వాతావరణంతో కొట్టుమిట్టాడుతున్న బంగ్లాదేశ్‌లో క్రికెట్‌ను పావుగా మార్చుకుంటూ భారత ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఓవైపు మైనార్టీ హిందువులను విచక్షణా రహితంగా చంపేస్తూ రాక్షసా నందం పొందుతున్న బంగ్లా తాజాగా బీసీసీఐ లక్ష్యంగా పావులు కదుపుతున్నది. ఐపీఎల్ నుంచి తమ దేశ క్రికెటర్ ముస్తాఫిజుర్ రెహమాన్‌ను తీసివే యడాన్ని బూచిగా చూపిస్తూ త్వరలో భారత్‌లో మొదలయ్యే టీ20 ప్రపంచకప్ టోర్నీకి తమ దేశ జట్టును పంపించమంటూ బంగ్లా క్రికెట్ బోర్డు (బీసీబీ) సన్నాయి నొక్కులు నొక్కుతున్నది. తమ దేశ క్రికెటర్ల భద్రత దృష్ట్యా బంగ్లా ఆడే మ్యాచ్‌లను భారత్ నుంచి శ్రీలంకకు మార్చాలంటూ కొత్త పల్లవి అందుకుంది. ముస్తాఫిజుర్‌ను తీసేయాలంటూ కేకేఆర్ మేనేజ్‌మెంట్‌ను బీసీసీఐ ఆదేశించిన కొన్ని గంటల వ్యవధిలోనే అటు బంగ్లా అధికార వర్గాలతో పాటు బీసీబీ సభ్యులు హుటాహుటిన సమావేశమై..భారత్‌కు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకున్నారు.శనివారం సాయంత్రమే సమావేశమైన ఆ దేశ క్రీడా సలహాదారు అసిఫ్ నజ్రుల్.. బంగ్లాదేశ్ జట్టు ఎట్టి పరిస్థితుల్లో భారత్‌లో పర్యటించేది లేదని స్పష్టం చేశాడు. దీన్ని ఆసారాగా చేసుకుంటూ కొన్ని గంటల వ్యవధిలోనే నజ్రుల్ మాటలకు వంతపాడుతూ బీసీబీ పెద్దలు అధికారికంగా ఒక ప్రకటన వెలువరించారు. మెగాటోర్నీకి ముందు భారత్‌తో పాటు బీసీసీఐని ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేశారు. అందుకు అనుగుణంగా ఫిబ్రవరి 7వ తేదీన భారత్‌లో మొదలయ్యే టీ20 ప్రపంచకప్ టోర్నీకి తమ జాతీయ జట్టును పంపవద్దని బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ మీటింగ్‌లో కీలక నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. 'గడిచిన 24 గంటలుగా జరుగుతున్న పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నాం. భారత్‌లో బంగ్లాదేశ్ ఆడే మ్యాచ్‌ల పరిస్థితిపై చర్చించాం. ప్రస్తుత పరిస్థితుల్లో తమ దేశ క్రికెటర్లతో పాటు సహాయక సిబ్బందికి భద్రత విషయంలో ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తాం. వారి సూచనలకు అనుగుణంగా భద్రతా కారణాల రిత్యా మెగాటోర్నీ కోసం భారత్‌లో పర్యటించవద్దన్న నిర్ణయానికి వచ్చాం. అక్కడ జరిగే మ్యాచ్‌లను శ్రీలంకకు మార్చాలంటూ ఐసీసీకి విజ్ఞప్తి చేస్తున్నాం' అని బీసీబీ పేర్కొంది.మా మ్యాచ్‌లు లంకకు మార్చండి : బీసీబీప్రస్తుతం భారత్, బంగ్లాదేశ్ మధ్య రాజకీయ ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌లను అక్కడి నుంచి శ్రీలంకకు మార్చాలని ఐసీసీకి బీసీబీ ప్రాథమికంగా విజ్ఞప్తి చేసింది. మెగాటోర్నీని నిర్వహించే ఐసీసీ ఈ విషయంలో కలుగజేసుకోవాలని కోరింది. సాధ్యమైనంత తొందరగా దీన్ని పరిష్కరించాలంటూ లేఖలో అభ్యర్థించే ప్రయత్నం చేసింది. అయితే ఇప్పటికే షెడ్యూల్ ఖరారైన నేపథ్యంలో బంగ్లా మ్యాచ్‌లను తరలించే విషయంలో ఐసీసీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది అనేది ఆసక్తికరంగా మారింది.బీసీబీ కంటే ముందే నిర్ణయం : ఓవైపు ఐపీఎల్ నుంచి ముస్తాఫిజుర్ రెహమాన్ తీసివేయడాన్ని సాకుగా చూపిస్తూ భారత్‌ను ఇరకాటంలో పెట్టేందుకు బంగ్లా ప్రభుత్వ పెద్దలు పిచ్చి ప్రయత్నాలు చేశారు. దేశ క్రికెట్ బోర్డు కంటే ముందే భేటీ అయ్యి భారత్‌పై బురద చల్లేందుకు ప్రణాళికలు రచించారు. అందులో భాగంగా ఓవైపు తమ దేశ అంతర్గత భద్రతపై అన్ని దేశాల నుంచి తీవ్ర వ్యతిరేకతను కప్పిపుచ్చుకునేందుకు కొత్త పల్లవి అందుకున్నారు. క్రికెట్ విషయంలో బీసీసీఐ మతాన్ని తీసుకొస్తుందంటూ ఆ దేశ క్రీడా సలహాదారు అసిఫ్ నజ్రుల్ కొత్త భాష్యం చెప్పాడు. దీన్ని బలపరుస్తూ బెంగాల్ భాషలో తన అధికారిక ఫేస్‌బుక్ పేజీలో వ్యాసం రాసుకొచ్చాడు. ముస్తాఫిజుర్ ఉదంతాన్ని బూచిగా చూపిస్తూ మెగాటోర్నీ కోసం భారత్‌కు రాలేమంటూ ప్రగల్భాలు పలికాడు. అంతటితో ఆగకుండా ఈ విషయాన్ని రాతపూర్వకంగా ఐసీసీ దృష్టికి తీసుళ్లాలంటూ బీసీబీకి ఆదేశాలు ఇచ్చినట్లు బిల్డప్ ఇచ్చాడు. బీసీబీతో కాంట్రాక్టు ఉన్న ఏ క్రికెటర్ కూడా ఐపీఎల్‌లో ఆడకుండా చూడాలంటూ బీసీబీకి సూచించాడు.

# మ్యాజిక్ కాదు నిజం జస్ట్ రూ 2 లక్షలతో రూ.75 లక్షలు



స్టాక్ మార్కెట్‌లో 90 శాతం మంది ఎందుకు నష్టపోతున్నారు.? కొత్తగా మార్కెట్‌లోకి వచ్చేవారు ట్రేడింగ్ చేయాలా లేక ఇన్వెస్ట్‌మెంట్ చేయాలా. ఇలా అందరిలోనూ చాలా ప్రశ్నలు ఉంటాయి. వాస్తవానికి స్టాక్ మార్కెట్ అనేది ఒక వైకుంఠపాళీ. ఇందులో మనం ఇన్వెస్ట్ చేశామంటే.. కచ్చిత ంగా సహనంగా వేచి చూడాల్సిందే. మార్కెట్‌లో సంపదను సృష్టిం చాలంటే. మన సహనాన్ని మనమే పరీక్షించు కోవాలి. అప్పుడే మనస్తత్వం, సంపద రెండూ వస్తాయి. ఈ క్రమంలోనే ఓ వ్యక్తి తన రూ. 2.75 లక్షల పెట్టుబడిని.. ఎలా రూ. 75 లక్షలు చేశాడో చూసేద్దాంవివరాల్లోకి వెళ్తే.. చాలామంది స్టాక్ మార్కెట్‌ను సులభంగా డబ్బు సంపా దించే మార్గంగా చూస్తారు. సరైన అవగాహన లేకపోవడం వల్ల ఎక్కువగా నష్టపోతారు. మార్కెట్‌ను ఒక వ్యాపారంగా కాకుండా.. జూదంగా పరిగణనలోకి తీసుకుని.. స్వల్పకాలిక లాభాలపై దృష్టి పెట్టి.. భావోద్వేగాలకు లోనై తప్పుడు నిర్ణయాలు తీసుకుని కష్టాల్లో పడతారు. కొత్తగా మార్కెట్‌లోకి వచ్చేవారికి ఇన్వెస్ట్‌మెంట్ మార్గమే సరైనది. ఇన్వెస్ట్‌మెంట్ మనం చేస్తున్నామంటే.. కచ్చితంగా మార్కెట్ కదలికలు, స్టాక్ పనితీరు, కంపెనీల ఫలితాలు, ఆర్థిక వ్యవస్థ ప్రభావం లాంటివి అర్థం చేసుకోవాలి. ఇక ట్రేడింగ్ విషయానికొస్తే.. అది మనకు సరిపోతుందా లేదా అని ఆలోచించుకోవాలి. ట్రేడింగ్‌లో సాంకేతిక అంశాలతో పాటు సైకాలజీ చాలా కీలకమని.. సెబీ నివేదికల ప్రకారం ట్రేడింగ్‌లో 90 శాతం మంది దారుణంగా విఫలమయ్యారని గుర్తు చేసుకోవాలి. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న పరిణామాలు, ఆర్థిక వ్యవస్థ ఫెయిల్యూర్స్ లాంటివి స్టాక్ మార్కెట్ తక్షణమే స్పందించేలా చేస్తాయి.ఇక హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, ఇన్ఫోసిస్, టీసీఎస్ లాంటి కంపెనీలు దశాబ్దాల క్రితం చాలా తక్కువ ధరల్లో ఉండేవి. వీటిల్లో దీర్ఘకాలిక పెట్టుబడులు కంపెనీ వృద్ధి చెందుతున్న కొద్దీ పెరుగుతూపోతాయి. 2017-19 మధ్య ఓ వ్యక్తి తన కుమార్తె కోసం దాదాపు రూ. 2.75 లక్షలు డిక్సన్ టెక్నాలజీస్, లారస్ ల్యాబ్స్, హెడీఎఫ్‌సీ బ్యాంక్ లాంటి కంపెనీలలో పెట్టుబడి పెట్టాడు. అయితే కోవిడ్ సమయంలో మార్కెట్ క్రాష్ అవుతుందనుకుని.. వాటిని అమ్మేశాడు. అప్పుడు కొంత లాభాన్ని వెనకేసుకుని ఉన్నాడు. అయితే అవి ఇప్పటివరకు ఉంచితే.. కచ్చితంగా రూ. 75 లక్షల పోర్ట్‌ఫోలియోగా మారేది. దీన్ని డివిడెండ్, బోనస్, స్ప్లిట్ లాంటి అంశాలను కలిపితే.. భారీ మొత్తం రాబడిని లెక్కించవచ్చు. కాగా, ఎప్పుడూ కూడా మార్కెట్‌కు వ్యతిరేకంగా 'రివెంజ్ ట్రేడింగ్' చేసి, ఫ్యూచర్స్ పొజిషన్లను ఉంచుకోవడం వల్ల తీవ్ర నష్టాలు చూడవచ్చు. అలాంటి సమయాల్లో రిస్క్ మేనేజ్‌మెంట్, హెడ్జింగ్ చాలా అవసరం.

# పీఎఫ్ ఖాతాదారులకు అదిరిపోయే సంక్రాంతి గిఫ్ట్






ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ దేశంలోని ప్రైవేట్ ఉద్యోగు లకు ప్రయోజనం చేకూర్చేలా అనేక కొత్త నిర్ణయాలు తీసుకుంటోంది. పరిస్థితులకు అనుగుణంగా ఉద్యోగులకు లబ్ది చేకూర్చేందుకు ఈపీఎఫ్‌లో ఎప్పటికప్పుడు నూతన మార్పులు అమలు చేస్తోంది. తాజాగా ఉద్యోగులకు మరింత బెనిఫిట్ జరిగేలా ఈపీఎఫ్‌వో మరో కొత్త కార్యక్రమానికి శ్రీకారం చూట్టేందుకు రెడీ అవుతోంది. పీఎఫ్ ఖాతాదారులకు ఉద్యోగుల పెన్షన్ పథకం(ఙూూ)ను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోంది. ఉద్యోగి రిటైర్మెంట్ అయిన తర్వాత నెలనెలా పెన్షన్ అందించడమే ఈ పథకం లక్ష్యం. పీఎఫ్ అకౌంట్ కలిగి ఉన్న ప్రతీ ఉద్యోగికి ఈ స్కీమ్ వర్తిస్తుంది. తాజాగా ఈ స్కీమ్‌లో పలు మార్పులు తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది.పెన్షన్ పెంపుప్రస్తుతం ఈపీఎఫ్ ఉద్యోగులకు రిటైర్మెంట్ తర్వాత కనీస పెన్షన్ రూ.వెయ్యి చెల్లిస్తుంది. ఉద్యోగులకు ఆర్థిక భద్రత కల్పించేందుకు దీనిని ఇప్పుడు రూ.5 వేలకు పెంచాలని కేంద్రం చూస్తోం ది. ఎన్నో సంవత్సరాలుగా కనీస పెన్షన్ లిమిట్ రూ.వెయ్యి మాత్రమే ఉంది. ద్రవ్యోల్బణం, ఖర్చులు పెరుగుతున్నప్పటికీ.. ఇప్పటివరకు పెన్షన్‌లో ఎలాంటి మార్పులు చేయలేదు. జీవన ప్రమాణాలు, ఖర్చులు పెరిగిన తరుణంలో పెన్షన్‌ను పెంచాలని మోదీ ప్రభుత్వం భావిస్తోంది. త్వరలో దీనికి సంబంధించి అధికారిక ప్రకటన వచ్చే అవకాశముంది. ప్రస్తుతం పెంపుపై చర్చలు సాగుతున్నాయి. కనీస పెన్షన్‌ను రూ.వెయ్యి నుంచి రూ.5 వేలకు పెంచాలనేప్రతిపాదన ఉంది. ఉద్యోగ, పెన్షనర్ల సంఘాలు కూడా ఇదే డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్ తమ ప్రాథమిక అవసరాలకు కూడా సరిపోవడం లేదని పెన్షన్‌దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సూపర్ బెనిఫిట్ఈపీఎఫ్‌వో ఖాతాదారు లందరికీ ఎంప్లాయీస్ పెన్షన్ స్కీమ్ అమలవుతోంది. తమ ఉద్యోగ జీవితంలో కనీసం 10 సంవత్సరాలు ఈపీఎఫ్ చందా చెల్లించినవారికి 58 సంవత్సరాల తర్వాత నెలనెలా పెన్షన్ పొందవచ్చు. ప్రభుత్వం కనీస పెన్షన్ రూ.5 వేలకు పెంచితే ఉద్యోగులందరికీ లాభం జరగనుంది. ఇక ఇప్పటికే పదవీ విరమణ చేసినవారు, కనీస పెన్షన్ పొందుతున్న లక్షలాది మంది రిటైర్మెంట్ ఉద్యోగులు ప్రయోజనం పొందనున్నారు.

# బంగారం కొనేవారికి అలర్ట్ ఈ కారణాలతో మళ్లీ భారీగా పెరగనున్న గోల్డ్ ధరలు



ప్రపంచ రాజకీయ యవనికపై అనూహ్య మార్పులు చోటుచేసుకుం టున్నాయి. వెనిజులాపై అమెరికా సైనిక దాడుల తర్వాత భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు పతాక స్థాయికి చేరాయి. ఈ అనిశ్చితి మధ్య పెట్టుబ డిదారులు మళ్లీ సురక్షత స్వర్గంగా భావించే బంగారం వైపు పరుగులు తీస్తున్నారు. 2025లో ఏకంగా 70శాతం లాభాలను పంచిన పసిడి, 1979 తర్వాత అత్యుత్తమ వార్షిక పనితీరును కనబరిచింది. ఇప్పుడు 2026 ప్రారంభంలో కూడా అదే జోరు కనిపిస్తోంది. ఈ సోమవారం బంగారం ధరలను ప్రభావితం చేసే 5 ప్రధాన కారణాలను ఇప్పుడు తెలుసుకుందాం..వెనిజులాలోని భారీ బంగారు నిల్వలుదక్షిణ అమెరికాలో వెనిజులా అత్యధిక బంగారు నిల్వలను కలిగి ఉంది. అక్కడ సుమారు 161 మెట్రిక్ టన్నుల బంగారం ఉన్నట్లు అంచనా.. దీని విలువ దాదాపు 22 బిలియన్ డాలర్లు. ఇప్పుడు అక్కడ యుద్ధ వాతావరణం నెలకొనడంతో సరఫరా గొలుసు దెబ్బతినే అవకాశం ఉంది. ఇది ప్రపంచ మార్కెట్‌లో పసిడి కొరతకు దారితీసి ధరలను పెంచవచ్చుముడి చమురు సెగ.. పెరుగుతున్న అనిశ్చితిప్రస్తుతం బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 61 డాలర్ల కంటే తక్కువగా ఉన్నప్పటికీ, వెనిజులా సంక్షభం, ఖాజుజ దేశాల్లో నెలకొన్న టెన్షన్లు మార్కెట్‌ను కలవరపెడుతున్నాయి. ఇంధన ధరల్లో హెచ్చుతగ్గులు సహజంగానే ద్రవ్యోల్బణానికి దారితీస్తాయి. ద్రవ్యోల్బణాన్ని తట్టుకోవడానికి పెట్టుబడిదారులు బంగారంపై మొగ్గు చూపుతారు. ప్రస్తుతం బంగారం-వెండి నిష్పత్తి 60కి చేరుకుంది. దీని అర్థం వెండి కొనుగోళ్లు ఇప్పటికే గరిష్ఠ స్థాయికి చేరాయని, ఇకపై బంగారం బలపడటానికి ఎక్కువ అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నిష్పత్తి ఆధారంగా పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను వెండి నుంచి బంగారం వైపు మళ్లించే అవకాశం ఉంది.రంగంలోకి డిజిటల్ దిగ్గజాలుక్రిప్టో దిగ్గజం టెథర్ తన నిల్వల్లో ఏకంగా 100 టన్నులకు పైగా బంగారాన్ని చేర్చుకుంది. ఒక పెద్ద సంస్థ ఇంత భారీ స్థాయిలో బంగారాన్ని కొనుగోలు చేయడం అంటే భవిష్యత్తులో బంగారం ధరలు మరింత పెరుగుతాయని వారు అంచనా వేస్తున్నట్లు స్పష్టమవుతోంది. ఇది మార్కెట్‌లో బుల్లిష్ సెంటిమెంట్‌ను పెంచుతోంది.బలహీనపడుతున్న రూపాయిభారతీయ పెట్టుబడిదారులకు రూపాయి విలువ పతనం మరో శాపంగా మారింది. 2025లో డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 5శాతం క్షీణించింది. అంతర్జాతీయంగా ధరలు పెరగడంతో పాటు రూపాయి బలహీనపడటం వల్ల భారత్‌లో పసిడి ధరలు సామాన్యులకు మరింత భారంగా మారుతున్నాయి. భౌగోళిక ఉద్రిక్తతలు ఇలాగే కొనసాగితే, ఈ ఏడాది కూడా బంగారం కొత్త రికార్డులను సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది.

# నా పెళ్లి అయ్యి, అబార్షన్ కూడా అయ్యిందని అన్నారు




నటి పూనమ్ కౌర్ గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. హీరోయిన్ గా_రీర్ మొదలు పెట్టిన ఈ చిన్నది ఆతర్వాత సహాయక పాత్రల్లో కనిపించి మెప్పించింది. ఆ తర్వాత సినిమాల నుంచి దూరం అయ్యింది. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె సంచలన విషయాలను పంచుకున్నారు. మీడియా తనను ఎలా తప్పుగా చిత్రీకరించిందో, రాజకీయ వర్గాల నుండి తాను ఎదుర్కొన్న ఇబ్బందుల గురించి ఆమె వివరించారు. ఆమె న్యాయం కోసం మీటూ అసోసియేషన్‌ను ఆశ్రయించడానికి కారణాలను కూడా తెలిపారు పూనమ్ కౌర్, పోలీసు స్టేషన్లలో న్యాయం అమ్ముడుపోతుందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.చేనేత వస్త్రాలపై 0 జీఎస్టీ కోసం జాతీయ, అంతర్జా తీయ స్థాయిలో 97 మంది ఎంపీల సంతకాలను సేకరించేందుకు ఆమె కృషి చేశా. అయితే, ఈ కృషిని ప్రజలు తనను ఒక రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తిగా చూసేలా చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు పూనమ్. తాను ఏ పార్టీకి చెందిన వ్యక్తిని కానని, ఏ పార్టీతో సంబంధం లేదని స్పష్టం చేశారు. అలాగే తనకు అమ్మమ్మ హార్ట్ ఎటాక్ వచ్చినప్పుడు గిల్టీగా అనిపించిందని, తాను పడుతున్న కష్టం, ట్రామా తన కుటుంబంపై కూడా ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు.నా పెళ్లి అయిపోయింది, అబార్షన్ కూడా అయిపోయింది, నాకు స్ట్రీట్ పిల్లలు కూడా ఉన్నారు. అలాగే రాహుల్ గాంధీతో పెళ్లి అయిపోయింది, అఫైర్ కూడా ఉంది. ఈ పుకార్లన్నీ పుట్టించిన మీడియాకు ధన్యవాదాలు తెలుపుతున్నా అని ఆమె అన్నారు.. ఒక రాజకీయ పార్టీతో సన్నిహితంగా ఉండి ఉంటే తన జీవితం ఇంత కష్టంగా ఉండేది కాదని ఆమె అన్నారు. చిన్ననాటి నుండి మహాభారతం, రామాయణం చూస్తే, రాజకీయాల్లో అమ్మాయిలనే బలిపశువులుగా వాడుతారని ఆమె అన్నారు. తన సిక్కు వారసత్వం, మహారాజా రంజిత్ సింగ్ వంశం నుంచి వచ్చిన తన కుటుంబం గురించి వివరించారు. తాను చేసిన చేనేత పని పెద్ద పెద్ద మంత్రుల కూతుర్లు లేదా కోడళ్ళు చేసి ఉంటే వేరే స్థాయిలో ప్రశంసలు అందుకునేవని అభిప్రాయపడ్డారు. జయలలిత, సుష్మా స్వరాజ్, సింధుతాయ్ సప్కల్ వంటి నాయకులను గుర్తు చేసుకున్నారు. ఢిల్లీలో తాను నిర్వహించిన ఒక సమావేశానికి 15 మంది ఎంపీలు హాజరయ్యారని, అయితే ఆ టెలికాస్ట్ ను ఇక్కడ ఆపేశారని తెలిపారు. రతన్ టాటా నుండి వీడియో కాల్ వచ్చినప్పుడు తన సంతోషాన్ని వర్ణించారు. తన తండ్రి, గురువుల మార్గదర్శకత్వంలోనే చేనేత పనిని చేపట్టినట్లు పూనమ్ కౌర్ వెల్లడించారు.

# టాలీవుడ్ చందమామ అందం సీక్రెట్ ఇదే



ముట్టుకుంటే కందిపోయే అందం.. వెన్నెలమ్మలాంటి సోయగంతో కట్టిపడేస్తుంది హీరోయిన్ కాజల్ అగర్వాల్. చందమామలాంటి మోముతో చూడముచ్చటగా ఉంటుంది ఈ వయ్యారి. పెళ్లితో హీరోయిన్ల కథ కంచికే అనుకుంటారు. కానీ అందం విషయంలో అన్ని రూల్స్ బ్రేక్ చేసింది హీరోయిన్ కాజల్. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోస్ ఆకట్టుకున్నాయి.టాలీవుడ్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ ఫాలోయింగ్ గురించి చెప్పక్కర్లేదు. లక్ష్మి కళ్యాణం సినిమాతో అడుగుపెట్టి.. చందమామ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. తక్కువ సమయంలోనే స్టార్ డమ్ సొంతం చేసుకుంది ఈ బ్యూటీ. పెళ్లి తర్వాత సినిమాలు తగ్గించింది ఈ అందాలు ముద్దుగుమ్మ. టాలీవుడ్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ ఫాలోయింగ్ గురించి చెప్పక్కర్లేదు. లక్ష్మి కళ్యాణం సినిమాతో అడుగుపెట్టి.. చందమామ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. తక్కువ సమయంలోనే స్టార్ డమ్ సొంతం చేసుకుంది ఈ బ్యూటీ. పెళ్లి తర్వాత సినిమాలు తగ్గించింది ఈ అందాలు ముద్దుగుమ్మ. కానీ అందం, ఫిట్‌నెస్ విషయంలో మాత్రం తగ్గేదేలే అంటుంది. ప్రస్తుతం ఆమె వయసు 40 సంవత్సరాలు. ఈ వయసులోనూ ఏమాత్రం తరగని అందంతో కట్టిపడేస్తుంది. తాజాగా బ్లాక్ డ్రెస్ లో సిండ్రెల్లా మెరిచింది కాజల్. అలాగే తన అందానికి, ఫిట్‌నెస్ సీక్రెట్స్ రివీల్ చేసింది. కానీ అందం, ఫిట్‌నెస్ విషయంలో మాత్రం తగ్గేదేలే అంటుంది. ప్రస్తుతం ఆమె వయసు 40 సంవత్సరాలు. ఈ వయసులోనూ ఏమాత్రం తరగని అందంతో కట్టిపడేస్తుంది. తాజాగా బ్లాక్ డ్రెస్ లో సిండ్రెల్లా మెరిచింది కాజల్. అలాగే తన అందానికి, ఫిట్‌నెస్ సీక్రెట్స్ రివీల్ చేసింది.కాజల్ తప్పనిసరిగా మాయిశ్చరైజింగ్, సన్ స్క్రీన్, హైడ్రేషన్ నైట్ సీరమ్స్ వాడతానని తెలిపింది. అవి తన చర్మాన్ని ప్రశాశవంతంగా మారుస్తాయట. స్కిన్ గ్లో కోసం ప్రత్యేకమైన కేర్ తీసుకుంటానని అంటుంది ఈ వయ్యారి. బిజీ షెడ్యూల్ ఉన్నప్పటికీ వ్యాయమాలు, యోగా వర్కవుట్స్ చేస్తుందట. కాజల్ తప్పనిసరిగా మాయిశ్చరైజింగ్, సన్ స్క్రీన్, హైడ్రేషన్ నైట్ సీరమ్స్ వాడతానని తెలిపింది. అవి తన చర్మాన్ని ప్రశాశవంతంగా మారుస్తాయట. స్కిన్ గ్లో కోసం ప్రత్యేకమైన కేర్ తీసుకుంటానని అంటుంది ఈ వయ్యారి. బిజీ షెడ్యూల్ ఉన్నప్పటికీ వ్యాయమాలు, యోగా వర్కవుట్స్ చేస్తుందట.సినిమాలతో బిజీగా ఉన్నప్పటికీ యోగా, వర్కవుట్స్ అసలు స్కిప్ చేయనని అంటుంది. అలాగే రోజూ శరీరానికి అవసరమైన వర్కవుట్స్ మాత్రం చేస్తుందట. అలాగే ప్రతి రోజూ 40 నిమిషాల పాటు పైలెట్స్ చేసేలా లక్ష్యం పెట్టుకుంటానని అంటుంది. తాజా పండ్లు, ఆకుకూరలు తీసుకుంటుందిసినిమాలతో బిజీగా ఉన్నప్పటికీ యోగా, వర్కవుట్స్ అసలు స్కిప్ చేయనని అంటుంది. అలాగే రోజూ శరీరానికి అవసరమైన వర్కవుట్స్ మాత్రం చేస్తుందట. అలాగే ప్రతి రోజూ 40 నిమిషాల పాటు పైలెట్స్ చేసేలా లక్ష్యం పెట్టుకుంటానని అంటు ంది. తాజా పండ్లు, ఆకుకూరలు తీసుకుంటుందికొబ్బరి నీళ్లు, రోజువారీ డైట్ లో తప్పనిసరి అని అంటుంది. పైగా పండ్ల సహజ చక్కరలతో తక్షణ శక్తి, ఆకుకూరల ద్వారా పోషకాలు, నట్స్ ద్వారా అవసరమైన కొవ్వులు అందుతా యని అంటుంది. వయసుతో సంబంధం లేకుండా నిత్యం ఫిట్‌నెస్ పై జాగ్రత్తలు తీసుకుంటుందట. కొబ్బరి నీళ్లు, రోజువారీ డైట్ లో తప్పనిసరి అని అంటుంది. పైగా పండ్ల సహజ చక్కరలతో తక్షణ శక్తి, ఆకుకూరల ద్వారా పోషకాలు, నట్స్ ద్వారా అవసరమైన కొవ్వులు అందుతాయని అంటుంది. వయసుతో లేకుండా నిత్యం ఫిట్‌నెస్ పై జాగ్రత్తలు తీసుకుంటుందట.

# దళపతి విజయ్ జన నాయకుడు బాలయ్య భగవంత్ కేసరి రీమేకా అసలు నిజం ఇదే



కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ నటించిన ఆఖరి చిత్రం ' జన నాయగన్ ' విడుదలకు సిద్ధమవుతోంది. ఈ చిత్రానికి హెచ్. వినోద్ దర్శకత్వం వహించగా_ వివన్ ప్రొడక్షన్స్ భారీ బడ్జెట్ తో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మించింది. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించాడు. దళపతి విజయ్ తో పాటు బాబీ డియోల్, మమిత బైజు, పూజా హెగ్డే, నరైన్, ప్రియమణి తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఇప్పటికే అన్ని హంగులు పూర్తి చేసుకున్న ఈ సినిమా జనవరి 9న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. సినిమా ప్రమోషన్లలో భాగంగా శనివారం (జనవరి 03) ట్రైలర్ ను రిలీజ్ అని ప్రచారం జరుగుతోంది. తాజాగా రిలీజైన ట్రైలర్ లోనూ ఇది స్పష్టంగా కనిపించింది. అలాగనీ సినిమా మొత్తం భగవంత్ కేసరి కాదని విజయ్ టీవీకే పార్టీ నేపథ్యన్నిజనాల్లోకి తీస్తుళ్లేలా ఇందులో రాజకీయాలను కూడా చూపించారు.జన నాయగన్ సినిమా ట్రైలర్ లో మమిత బైజు, పూజా హెగ్డే, విజయ్ ల మధ్య వచ్చే

# ఆస్కార్ విజేత చంద్రబోస్ నిర్మించిన ఆ గ్రంథలయం వెనుక ఉన్న అసలు కథ ఇదే!



తన_రీర్ ఆరంభంలో అక్షరాల మీద ఉన్న విపరీతమైన వ్యామోహంతో ఆయన ఒక చిన్న పొరపాటు చేశారు. ఒక అరుదైన పుస్తకాన్ని ఎవరికీ తెలియకుండా తన వెంట తెచ్చుకున్నారు. ఆ పుస్తకం వెల అప్పట్లో కేవలం నలభై రూపాయలు మాత్రమే. కానీ, ఆ పుస్తకం ద్వారా ఆయన పొందిన జ్ఞానం మాత్రం కోట్ల విలువైనది. తనను ఇంతటి ఉన్నత స్థానంలో నిలబెట్టిన ఆ నలభై రూపాయల పుస్తకానికి బదులుగా, ఆయన తన సొంత ఊరిలో ఏకంగా 40 లక్షల రూపాయల ఖర్చుతో ఒక భారీ విజ్ఞాన భాండాగారాన్ని నిర్మించారు. ఒక అక్షర ప్రేమికుడిగా ఆయన చేసిన ఆ ప్రాయశ్చిత్తం ఇప్పుడు అందరినీ ఆశ్చర్యపరుస్తోంది.నలభై రూపాయల పుస్తకం.. నలభై లక్షల గ్రంథలయంఅసలు విషయం ఏమిటంటే.. చంద్రబోస్ తన విద్యార్థి దశలో లేదా సినీ ప్రయాణ ప్రారంభంలో ఒక నిఘంటువును ఎవరికీ చెప్పకుండా తీసుకోవాల్సి వచ్చింది. ఆ పుస్తకం విలువ అప్పట్లో కేవలం 40 రూపాయలు. అయితే, ఆ పుస్తకం తనలో నింపిన భాషా పరిజ్ఞానం ఆయనను ఆస్కార్ విజేతను చేసింది. ఆ పుస్తకం కొట్టేసినట్లుగా తన మనసులో ఉండిపోయిన గిల్ట్ పోగొట్టుకోవడానికి, ఆయన ఒక గొప్ప నిర్ణయం తీసుకున్నారు. తన సొంత ఊరైన చల్లగరిగలో 40 లక్షల రూపాయల సొంత ఖర్చుతో ఒక అధునాతన గ్రంథలయాన్ని నిర్మించారు. ఆ నలభై రూపాయల రుణాన్ని ఇలా 40 లక్షలతో తీర్చుకోవడం ఆయన అక్షరాల పట్ల చూపే గౌరవానికి నిదర్శనం.ఆస్కార్ లైబ్రరీ ఉ ఒక అక్షర దేవాలయం.తను నిర్మించిన ఆ గ్రంథలయానికి 'ఆస్కార్ లైబ్రరీ' అని పేరు పెట్టారు. తనకు ప్రపంచ స్థాయి గుర్తింపు తెచ్చిన ఆస్కార్ అవార్డు స్ఫూర్తితో, తన గ్రామంలోని యువత కూడా అదే స్థాయిలో ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ లైబ్రరీలో కొన్ని వేల పుస్తకాలను అందుబాటులో ఉంచారు. ఒకప్పుడు తను ఒక పుస్తకం కోసం పడిన కష్టం, మరే విద్యార్థి పడకూడదని ఆయన భావించారు. ప్రతి ఒక్కరికీ జ్ఞానం ఉచితంగా అందాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అక్షరాన్ని నమ్ముకున్న వాడు ఎప్పుడూ ఒంటరివాడు కాదని, పుస్తకాలే మనిషికి అసలైన స్నేహితులని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.చంద్రబోస్ చేసిన ఈ పని ఇప్పుడు ప్రతి ఒక్కరికీ ఒక పాఠం లాంటిది. చేసిన చిన్న తప్పును సరిదిద్దుకోవడానికి ఆయన ఎంచుకున్న మార్గం ఎంతో గొప్పది. ఒక నలభై రూపాయల పుస్తకం నుంచి మొదలైన ఆయన సాహితీ ప్రయాణం, ఒక గ్రామంలో అక్షర వెలుగులు నింపే స్థాయికి చేరింది.

# రాక్ స్టార్ అదరగొట్టాడుగా

## పవన్ కల్యాణ్ సాంగ్‌కు దేవి శ్రీ సూపర్బ్ స్టెప్పులు



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటిస్తోన్న లేటెస్ట్ సినిమా ఉస్తాద్ భగత్ సింగ్. హరీశ్ శంకర్ ఈ మూవీకి దర్శకత్వం వహిస్తున్నారు. గబ్బర్ సింగ్ లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత పవన్, హరీశ్ కాంబినేషన్ లో వస్తోన్న ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. అందుకు తగ్గట్టుగానే ఈ మూవీ నుంచి రిలీజైన పోస్టర్స్, టీజర్స్, సాంగ్స్ అభిమానులను బాగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా ఇటీవల రిలీజైన దేఖ్‌లేంగే సాలా యూట్యూబ్ లో రికార్డులు బద్దలు కొడుతోంది. చాలా రోజుల తర్వాత పవన్ కల్యాణ్ గ్రేస్ ఫుల్ గా స్టెప్పులేయడంతో ఈ పాటకు మరింత ఊపునిచ్చింది. ప్రస్తుతం ఎక్కడ చూసినా ఈ దేఖ్ లేంగే సాలా సాంగే వినిపిస్తోంది. ప్రస్తుతం అభిమానులను ఊపేస్తోన్న ఈ ట్రెండీ సాంగ్ కు దేవి శ్రీ ప్రసాద్ డ్యాన్స్ చేశాడు. హీరోలకు ఏ మాత్రం తక్కువ గాకుండా ఎంతో ఎనర్జిటిక్ గా స్టెప్పులేశాడు. తను కంపోజ్ చేసిన పాటకు తనే ఇలా ఎంజాయ్ చేస్తూ డాన్స్ చేయడం అభిమానులకు చాలా నచ్చింది. అందుకే ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో బాగా వైరలవుతోంది.ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో పవన్ కళ్యాణ్ సరసన శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లు నటిస్తున్నారు. ఇద్దరూ పవన్ కళ్యాణ్‌తో తొలిసారి స్క్రీన్ షేర్ చేస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమాను భారీ స్థాయిలో నిర్మిస్తోంది. కోలీవుడ్ సీనియర్ నటుడు పార్థీబన్ కూడా ఈ సినిమాలో ఓ కీలక పాత్రలో కనిపించనున్నారు. త్వరలోనే ఈ మూవీకి సంబంధించి మరిన్ని అప్డేట్స్ రానున్నాయి.

# ట్రైలర్ వచ్చేసింది మన శంకరవరప్రసాద్ గారు కుమ్మేశారు



మోస్ట్ అవైటెడ్ సినిమా మన శంకరవరప్రసాద్ గారు. సూపర్ హిట్ చిత్రాలకు కేరాఫ్ అడ్రస్ అయిన డైరెక్టర్ అనిల్ రావిపూడి తెరకెక్కిస్తోన్న ఈ పక్కా ఫ్యామిలీ ఎంటర్టైనర్ పై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. మెగాస్టార్ చిరంజీవి, నయనతార ప్రధాన పాత్రలలో నటిస్తున్న ఈ మూవీలో విక్టరీ వెంకటేశ్ అతిథి పాత్రలో కనిపించనున్నారు. దీంతో ఈ ప్రాజెక్ట్ పై మరింత క్యూరియాసిటీ పెరిగింది. ఈ సినిమాను సంక్రాంతి కానుకగా జనవరి 12న విడుదల చేయనున్నారు. ఈ క్రమంలో తన స్టైల్లో ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు డైరెక్టర్ అనిల్ రావిపూడి. మొదటి నుంచి విభిన్న కంటెంట్లతో వీడియోస్ షేర్ చేస్తున్న డైరెక్టర్.. ఇప్పుడు మెయిన్ ప్రమోషనల్ కంటెంట్ చూపించేశారు. అదేమనండి. మెగా ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్న ట్రైలర్ రిలీజ్ చేశారు.ఆదివారం సాయంత్రం తిరుపతిలోని ఎస్వీ సినీప్లెక్స్‌లో ట్రైలర్ లాంచ్ ఈవెంట్ నిర్వహిస్తుంది చిత్ర యూనిట్. ఇందులో భాగంగానే ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకుంది చిత్రయూనిట్. తాజాగా విడుదలైన ట్రైలర్ అదిరిపోయింది. వింటేజ్ చిరు కామెడీ టైమింగ్.. అనిల్ రావిపూడి డైరెక్షన్ గురించి చెప్పక్కర్లేదు.ఇక సోమవారం నుంచి ప్రమోషన్స్ వేగం పెంచనున్నారు డైరెక్టర్ అనిల్ . జనవరి 5న నెల్లూరిలో సెలబ్రేషన్స్ చేయనున్నారు. అలాగే 6న విశాఖపట్నం, 7న హైదరాబాద్, 8న తాడేపల్లిగూడెం, 9న అనంతపూర్, 10న వరంగల్, 11న బెంగళూరు ఇలా వరుసగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

Publisher, Owner And Editor Boddupally Mallaiah 3-62, Yendabetla, Nagarkurnool, Telangan - 509209,
Printer, Gundur Shyam , Shyam Agencies Telkapally(M), Telangana 509385. Published 2-48/1 Near Hanuman Temple, Telkapally(M) Dist.Nagarkurnool, Telangana 509385.
Ph 9441946907, Email : nijamenijayithi@gmail.com Website : nijamenijayithi.com